


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 124 | మంగళవారం 10 - 6 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 124 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 10 TUESDAY JUNE 2025 PAGES : 8 Rs :2-00

## అన్ని నియోజవర్గాల్లో ఎంఎస్ఎంఈల ఏర్పాటు: చంద్రబాబు



అమరావతి: రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈలు ఏర్పాటు చేస్తామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. సేవారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు.స్వర్ణాంధ్ర కార్యాలయాలను సచివాలయం నుంచి ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. సేవారంగం నుంచి మనకు 6.3 శాతం ఆదాయమే వస్తోందని, దానిని విస్తరిస్తే ఆదాయం పెరుగుతుందని తెలిపారు."టెక్నాలజీ అనేది గేమ్ ఛేంజర్. భవిష్యత్‌లో అదే కీలకం. భవిష్యత్‌లో యుద్ధాలు కూడా డ్రోన్లతోనే జరుగుతాయి. ఈ నెలలోనే తల్లికి వందనం అమలు చేస్తాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు అమలు చేస్తాం. దీపం-2 కింద ఏడాదికి మూడు సిలిండర్లు ఇస్తాం. 21 దేవాలయాల్లో అన్న ప్రసాదం ఏర్పాటు చేశాం. సంక్షేమం, అభివృద్ధిని సమతూకం చేసుకుంటూ ముందుకెళున్నాం. విధ్వంసం నుంచి అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని ప్రజలకు హామీ ఇచ్చాం. పీ-4 కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాం. అభివృద్ధి అనేది అన్ని ప్రాంతాల్లో సమాంతరంగా జరగాలి. తలసరి ఆదాయంలో విశాఖ ముందుంటే.. శ్రీకాకుళం వెనకబడింది. తలసరి ఆదాయాన్ని ఏటా బెంచ్‌మార్క్ కింద సమీక్ష చేస్తాం. 2027 నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. ప్రాజెక్టు సకాలంలో పూర్తి కాకపోవడం వల్ల డయాఫ్రం వాల్ ఖర్చు రెండున్నర రెట్లు పెరిగింది.అమరావతి సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్టు. విశాఖను ముంబయిలా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నాం. విశాఖ నగరానికి అనేక పరిశ్రమలు, ఐటీ సంస్థలు వస్తున్నాయి. విశాఖ రైల్వే జోన్ పనులు ప్రారంభం అవుతున్నాయి. పోలవరం-బనకచర్ల అనుసంధానం చేస్తాం. తిరుపతిని కూడా అనేక విధాలుగా అభివృద్ధి చేస్తాం. ప్రాజెక్టులు త్వరగా పూర్తయ్యేలా కూటమి నేతలు ప్రయత్నించాలి. క్షేత్ర స్థాయిలో చూస్తేనే ప్రాజెక్టు పరిస్థితి ఏంటో తెలుస్తుంది" అని చంద్రబాబు అన్నారు.

## మహిళలు నిరసన తెలుపుతుంటే 'సంకరజాతి' అంటారా?: నారా లోకేశ్ ఫైర్




అమరావతి: కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్ పై వైసీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యల పట్ల ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తమను అవమానించిన వారి ఫోటోల వద్ద మహిళలు శాంతియుతంగా నిరసన తెలియజేస్తే, వారిని వైసీపీ నాయకులు 'సంకరజాతి' అని అభివర్ణించడం దారుణమని మండిపడ్డారు. "ఏమిటీ ఈ భాష? ఏమిటీ విపరీత ప్రవర్తన?" అంటూ ఆయన వైసీపీ నేతల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.మహిళల పట్ల వైసీపీ నాయకులు, సాక్షి మీడియాకు చెందిన కొందరు జర్నలిస్టులు అనుసరిస్తున్న వైఖరిని మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా తప్పుపట్టారు. "తలపండిన సాక్షి జర్నలిస్టులు మహిళలను వేశ్యలు అంటూ అవమానించారు. ఇప్పుడు వైసీపీ నేతలు మహిళల్ని కించపరుస్తూ సంకరజాతి అంటూ దిగజారి మాట్లాడుతున్నారు. మహిళలు అంటే ఎందుకు ఇంత చిన్నచూపు!" అని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు.వైసీపీ నేతల ప్రవర్తన, జగన్ రెడ్డి తన తల్లిని, చెల్లిని తరిమేసిన అమానవీయ తీరును ఆదర్శంగా తీసుకున్నట్లుగా ఉందని ఆయన విమర్శించారు. మహిళల జోలికి వస్తే, వారి ఆత్మగౌరవానికి భంగం కలిగిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం ఖాయమని నారా లోకేశ్ ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కు ఉందని, అలాంటి వారిని కించపరిచేలా మాట్లాడటం సహించరానిదని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు సజ్జల వ్యాఖ్యల వీడియోను లోకేశ్ పంచుకున్నారు.ఇటీవల సాక్షి టీవీలో ప్రసారమైన ఓ చర్చా కార్యక్రమంలో కృష్ణంరాజు అనే జర్నలిస్టు "అమరావతి వేశ్యల రాజధాని" అంటూ అత్యంత అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేసిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటికే పోలీసులు సాక్షి టీవీ ప్రజెంటర్ కొమ్మినేని శ్రీనివాసరావును అరెస్ట్ చేశారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు.. సిట్ విచారణకు హాజరైన ప్రభాకర్ రావు



అమరావతి: తెలంగాణలో తీవ్ర సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న రాష్ట్ర ప్రత్యేక ఇంటెలిజెన్స్ బ్రాంచ్ (ఎస్ఐబీ) మాజీ చీఫ్ టి. ప్రభాకర్ రావు సిట్ విచారణకు హాజరయ్యారు. నిన్న హైదరాబాద్‌కు తిరిగొచ్చిన ఆయన ఈరోజు సిట్ ముందు విచారణకు హాజరయ్యారు. దర్యాప్తునకు సహకరించాలని సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలో నెలల తరబడి అమెరికాలో ఉన్న ఆయన నిన్న నగరానికి చేరుకున్నారు. ఆదివారం రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగిన ప్రభాకర్ రావు, భారత్‌కు వచ్చిన మూడు రోజుల్లోగా అధికారుల ముందు హాజరుకావాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఆయనపై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దని పోలీసులను అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. దీంతో ఆయన సిట్ విచారణకు మార్గం సుగమమైంది.ఇక, ఈ కేసులో ఏ1గా ఉన్న ఆయన నుంచి కీలక సమాచారం రాబట్టాలని సిట్ అధికారులు భావిస్తున్నారు. ఫోన్‌ట్యాపింగ్ కేసులో ఇప్పటికే రాధకిషన్ రావు, ప్రణీత్‌రావు, తిరుపతన్న, భుజంగరావులను సిట్ అధికారులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. వీరు ఇచ్చిన సమాచారం ఆధారంగా ప్రభాకర్‌రావును ప్రశ్నించనున్నారు. కాగా, ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి ప్రభాకర్ రావుపై ఎఫ్ఐఆర్ నమోదైనప్పటి నుంచి ఆయన అమెరికాలోనే ఉంటున్నారు. ఈ క్రమంలో భారత అధికారులు ఆయన పాస్‌పోర్ట్‌ను రద్దు చేయడంతో పాటు రెడ్ కార్నర్ నోటీసు కూడా జారీ చేశారు. ఏడాదికి పైగా విచారణకు సహకరించకుండా తప్పించుకు తిరుగుతున్నందున, నాంపల్లి క్రిమినల్ కోర్టు ఇటీవలే ఆయన్ను పరారీలో ఉన్న వ్యక్తిగా ప్రకటించింది. స్వదేశానికి తిరిగి వచ్చేందుకు ప్రయాణ పత్రం కోసం భారత రాయబార కార్యాలయం నుంచి ప్రత్యేక అనుమతి తీసుకోవాల్సి వచ్చిందని ఆయన తరఫు న్యాయవాది గతంలో కోర్టుకు తెలియజేశారు.

## వర్తమానాన్ని వదిలేసి.. 2047 గురించి కలలా?: రాహుల్ విమర్శలు

దిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం గత 11 ఏళ్లుగా ఎలాంటి జవాబుదారీతనం లేకుండా కేవలం ప్రచారం మాత్రమే కొనసాగిస్తోందని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు.వర్తమానం గురించి మాట్లాడటం మానేసి.. 2047 గురించి కలలు కంటోందని ధ్వజమెత్తారు. మహారాష్ట్రలోని ఠానే జిల్లాలో జరిగిన రైలు ప్రమాదంపై రాహుల్ 'ఎక్స్' వేదికగా స్పందించారు.మోదీ సర్కార్ 11 ఏళ్లు పూర్తి చేసుకున్న సమయంలో.. ముంబయి నుంచి వస్తున్న విషాద వార్త దేశంలోని వాస్తవికతను ప్రతిబింబిస్తోందన్నారు. రైలు నుంచి కింద పడి పలువురు ప్రాణాలు కోల్పోయారు. భారతీయ రైల్వేలను కోట్లాది మంది ప్రజల జీవితాలకు వెన్నెముకగా అభివర్ణించిన రాహుల్ గాంధీ.. కానీ, ఆ సంస్థ ఈ రోజు అభద్రత, రద్దీ, గందరగోళానికి చిహ్నంగా మారిందని ఆరోపించారు.నరేంద్ర మోదీ పాలనలో జవాబుదారీతనం లేదు.. మార్పు లేదు.. కేవలం ప్రచారమే ఉందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం 2025 గురించి మాట్లాడటం మానేసి 2047 కోసం కలలు కంటోందన్నారు. ఈ రోజు దేశం ఎదుర్కొంటున్న సమస్యలను చూసేదెవరు? అని ప్రశ్నించారు. రైలు ప్రమాదంలో మృతుల కుటుంబాలకు ప్రగాఢసానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ఠానే జిల్లాలోని ముంబ్రా, దివా స్టేషన్ల మధ్య సోమవారం ఉదయం రద్దీగా ఉన్న లోకల్ రైలు నుంచి పలువురు ప్రయాణికులు జారిపడిన ఘటనలో ఐదుగురు మృతి చెందగా.. పలువురికి గాయాలైన విషయం తెలిసిందే.

## ఆ వ్యాఖ్యలకు జగన్, భారతిరెడ్డి బాధ్యత వహించాలి: నిమ్మల




రాజమహేంద్రవరం: రాజధానికి 30వేల ఎకరాలను కావాలని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన జగన్.. వైకాపా అధికారంలోకి వచ్చాక అమరావతిపై దుష్ప్రచారం చేశారని మంత్రి నిమ్మల రామానాయుడు మండిపడ్డారు.రాజధానికి తమ విలువైన భూములు త్యాగం చేసిన రైతుల కుటుంబాలను, మహిళలను కించపరిచేలా మాట్లాడటం శోచనీయమని అన్నారు. రాజమహేంద్రవరంలో మంత్రి నిమ్మల మీడియాతో మాట్లాడుతూ.. అమరావతి మహిళలపై చేసిన వ్యాఖ్యలను ఖండించారు."సాక్షి డిబేట్‌లో జర్నలిస్ట్ కృష్ణంరాజు వ్యాఖ్యలకు వంతపాడిన కొమ్మినేని శ్రీనివాస్ కూడా శిక్షార్హులు. మహిళల వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా మాట్లాడిన సాక్షి ఛానల్, వ్యక్తుల మీద కఠిన చర్యలు తీసుకోవాలి. మహిళలు సిగ్గుతో తలదించుకునేలా సాక్షి మీడియాలో వార్తలు ప్రసారం చేస్తున్నారు. కొమ్మినేని శ్రీనివాసరావును మేం జర్నలిస్టుగా పరిగణించం. ఇంత జరిగినా జగన్, భారతిరెడ్డి కనీసం క్షమాపణ చెప్పకపోవడం దారుణం. జగన్, భారతిరెడ్డి దీనికి బాధ్యత వహించాలి. ప్రజలు వీరిద్దరిని క్షమించరు"అని మంత్రి నిమ్మల అన్నారు.

**విద్యార్థులకు షైనింగ్ స్టార్ అవార్డుల ప్రదానం**

తూర్పు గోదావరి జిల్లాలో పది, ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు రాజమహేంద్రవరంలో షైనింగ్ స్టార్ అవార్డులు ప్రదానం చేశారు. ఇంఛార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు, మంత్రి కందుల దుర్గేశ్ విద్యార్థులకు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ రూ.15వేల చొప్పున తల్లికి వందనం అందిస్తామని చెప్పారు. గతంలో ఏపీలో ఇంజినీరింగ్ కాలేజీలు తక్కువగా ఉంటే ఒకే ఏడాదిలో 300 ఇంజినీరింగ్ కాలేజీలను చంద్రబాబు ప్రారంభించారని గుర్తు చేశారు.

## 11 ఏళ్ల మోదీ పాలన.. ప్రజాసేవలకు స్వర్ణయుగం: అమిత్ షా



దిల్లీ: ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ మూడోసారి బాధ్యతలు చేపట్టి సోమవారానికి ఏడాది పూర్తయింది. ఈ సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా 'ఎక్స్' వేదికగా మోదీ పాలనపై ప్రశంసలు కురిపించారు.ప్రధాని మోదీ నేతృత్వంలోని 11 ఏళ్ల పాలనను.. ప్రజాసేవ పట్ల సంకల్పం, కృషి, అంకితభావంతో కూడిన 'స్వర్ణయుగం'గా అభివర్ణించారు. మోదీ మూడో హయాంలో మనదేశం స్వావలంబన వైపు వేగంగా పరుగులు తీస్తుందన్నారు."దేశ ప్రజల జీవితాల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి.. భారత్‌ను ప్రతి రంగంలోనూ నంబర్ వన్‌గా మార్చేందుకు ఈ ప్రయాణం కొనసాగుతోంది. ఆర్థిక పునరుద్ధరణ, సామాజిక న్యాయం, సాంస్కృతిక గౌరవం, జాతీయ భద్రతతో కొత్త శకాన్ని దేశం చూస్తోంది. బలమైన నాయకత్వం, దృఢమైన సంకల్పం, ప్రజాసేవ పట్ల తపన ఉంటే.. సుస్థిర పాలనను అందించొచ్చని మోదీ ప్రభుత్వం నిరూపించింది" అని అమిత్ షా కొనియాడారు.2014లో మోదీ ప్రధాని బాధ్యతలు చేపట్టేనాటికి కేంద్ర ప్రభుత్వంలో ఎన్నో విధానపరమైన లోపాలు ఉన్నాయని అమిత్ షా గుర్తుచేశారు. కుంభకోణాలు తారస్థాయికి చేరాయని, ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోయిందని అప్పటి యూపీఏ సర్కారును విమర్శించారు. అస్తవ్యస్తమైన వ్యవస్థలను మోదీ సర్కారు గాడిలో పెట్టిందని అన్నారు. 11 ఏళ్ల ఆయన పాలనలో దేశాభివృద్ధి వేగంగా పయనిస్తోందని అన్నారు.రైతులు, మహిళలు, దళితులు, అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా విధానపరమైన నిర్ణయాలు తీసుకున్నారని కేంద్రమంత్రి తెలిపారు. బుజ్జగింపు రాజకీయాలకు బదులు.. సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్ అనే నినాదంతో ముందుకు సాగుతున్నారని అన్నారు. జాతీయ భద్రతా విధానంలో కఠిన వైఖరి అవలంబిస్తున్నామని, జమ్ముకశ్మీర్, ఈశాన్య భారతంలో శాంతిని నెలకొల్పామని గుర్తుచేశారు. నక్సలిజం చివరి దశలో ఉందన్నారు. ఉగ్రవాదులు ఎక్కడ నక్కినా వదిలిపెట్టేదే లేదని 'ఆపరేషన్ సిందూర్'తో మోదీ సర్కారు స్పష్టమైన హెచ్చరికలు చేసిన విషయాన్ని ప్రస్తావించారు.

## కొమ్మినేని అరెస్ట్ పక్కా పథకం ప్రకారం చేసిన కుట్ర: సజ్జల



అమరావతి: సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టుపై వైసీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి తీవ్రంగా స్పందించారు. ఇది పూర్తిగా తెలుగుదేశం పార్టీ, ఆ పార్టీ అనుబంధ ప్రచార సంస్థలు పక్కా పథకం ప్రకారం చేసిన కుట్ర అని ఆయన ఆరోపించారు. ఈ నెల 6వ తేదీ ఉదయం ఒక టీవీ చర్చా కార్యక్రమంలో జరిగిన చిన్న సంఘటనను అడ్డం పెట్టుకుని, మూడు రోజులుగా రాద్ధాంతం చేసి, దాని పరాకాష్ఠగా కొమ్మినేని శ్రీనివాసరావును అక్రమంగా అరెస్ట్ చేయించారని సజ్జల ఆరోపించారు.ఈ నెల 6వ తేదీ ఉదయం సాక్షి ఛానల్‌లో జరిగిన ఓ చర్చా కార్యక్రమంలో విశ్లేషకుడు కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యలే ఈ వివాదానికి మూలమని సజ్జల తెలిపారు. ఆ విశ్లేషకుడు "అమరావతి చుట్టుపక్కల" అంటూ ప్రస్తావించినప్పుడు, కార్యక్రమ మోడరేటర్‌గా ఉన్న కొమ్మినేని శ్రీనివాసరావు జోక్యం చేసుకుని, "అవన్నీ ఎందుకులేండి, ఆ పేరు చెబితే దైవదూషణలా భావిస్తారు, జాగ్రత్తగా ఉండండి" అని వారించినట్లు సజ్జల గుర్తుచేశారు. ఆ వ్యాఖ్య అక్కడితో ముగిసిపోయిందని, దానిని ఛానల్ గానీ, పత్రిక గానీ పునరావృతం చేయలేదని, కృష్ణంరాజు గానీ, కొమ్మినేని గానీ ఆ తర్వాత ఆ అంశంపై ఎక్కడా మాట్లాడలేదని ఆయన అన్నారు.అయితే, 7వ తేదీ ఉదయం నుంచి తెలుగుదేశం పార్టీ, ఆ పార్టీకి చెందిన మీడియా సంస్థలు, యూట్యూబ్ ఛానళ్లు ఈ అంశాన్ని పట్టుకుని దుష్ప్రచారం మొదలుపెట్టాయని సజ్జల ఆరోపించారు. చంద్రబాబు కుమారుడు లోకేశ్ అదేరోజు మధ్యాహ్నం 3 లేదా 3:30 గంటలకు ట్వీట్ చేసిన తర్వాత, ఇదంతా ఒక ఆర్గనైజ్డ్ వ్యవహారంలా జరుగుతోందన్న అనుమానం తమకు కలిగిందని ఆయన పేర్కొన్నారు."సాక్షి మీడియా జగన్ కుటుంబానికి చెందింది కాబట్టి, వారిపై వ్యక్తిగత దాడులు మొదలుపెట్టారు. ఛానల్ ఉద్దేశం ఇది కాదని, ఎడిటర్ ఉద్దేశం కాదని, కొమ్మినేని గారి ఉద్దేశం కూడా కాదని, చివరకు ఆ విశ్లేషకుడు కూడా ఆ వ్యాఖ్యను ఉద్దేశపూర్వకంగా పొడిగించలేదు" అని సజ్జల వివరించారు. సాక్షి మీడియా ఈ వ్యాఖ్యలతో తమకు సంబంధం లేదని, ఇలాంటి వాటిని ప్రోత్సహించబోమని, ఖండిస్తున్నామని ప్రకటన చేసిందని, విశ్లేషకుడు కృష్ణంరాజు కూడా తన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చారని తెలిపారు. వైసీపీ కూడా పార్టీపరంగా దీనిని ఖండించిందని, ఇలాంటి వాటికి ఆస్కారం ఇవ్వకూడదని స్పష్టం చేసిందని అన్నారు.తమ హయాంలో ఏబీఎన్, టీవీ5 వంటి ఛానళ్లలో జగన్ పైనా, వైసీపీ నేతలపైనా వందలకొద్దీ చర్చల్లో దుర్భాషలాడారని, వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారని, తాము అధికారంలో ఉన్నప్పుడు వాటిని పట్టించుకోలేదని సజ్జల అన్నారు. ప్రజా సమస్యలపై దృష్టి సారించాలనే ఉద్దేశంతోనే వాటిని వదిలేశామని, కానీ తెలుగుదేశం పార్టీ మాత్రం లేని సమస్యలను సృష్టించి, అసలు విషయాలను పక్కదారి పట్టిస్తుందని విమర్శించారు. "ఇది చంద్రబాబు గారికి పాత అలవాటే. బలహీనులు, అసమర్థులు, పిరికివాళ్లు, సత్తా లేనివాళ్లు మాత్రమే ఇలాంటి చర్యలకు పాల్పడతారు" అని సజ్జల వ్యాఖ్యానించారు. 7వ తేదీ నుంచి ఫిర్యాదులు మొదలుపెట్టి, 8వ తేదీ నాటికి రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు, దిష్టిబొమ్మల దగ్ధం, సాక్షి ఆఫీసులపై దాడులకు యత్నించడం వంటి చర్యలతో అరాచకం సృష్టించారని సజ్జల ఆరోపించారు. ఈ మొత్తం వ్యవహారం అధికార పార్టీ ఆధ్వర్యంలోనే నడుస్తోందని ఆయన అన్నారు. కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టు ఈ కుట్రలో భాగమేనని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు.

# చంబల్ లోయ దురాగతాలను తలపిస్తున్న కూటమి పాలన

## మహిళలకు రక్షణ కల్పించడంలో చంద్రబాబు ప్రభుత్వం విఫలం
## ప్రైవేటు వ్యక్తి చేసిన ఆరోపణలను సాక్షి ఛానల్ కు ఆపాదించడం విడ్డూరం
## వైసీపీ రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జమ్మల మడక

కాకినాడ జూన్ 9 : ఏడాదిలో సగటున రెండు రోజులకు ఒక అత్యాచారం చొప్పున 188 అత్యాచారాలు, 15 మానభంగాలు చేసిన అనంతరం హత్యలు జరిగినా రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తి నట్టు చూస్తుందని ఏడాది పాలన చంబల్ లోయ దురాగతాలను తలపిస్తుందని వైసి రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి విమర్శించారు. మహిళలపై ఇన్ని అఘాయిత్యాలు జరుగుతున్నా చంద్రబాబు ప్రభుత్వం చోద్యం చూస్తుందని పోలీస్ యంత్రాంగం రెడ్ బుక్ సేవలోనే తరిస్తున్నదని ఆమె విమర్శించారు. ఈ సంఘటనల నుండి ప్రజలను తప్పుద్రోవ పట్టించేందుకే ఎవరో ప్రైవేటు వ్యక్తి అమరావతిని గూర్చి చేసిన వ్యాఖ్యలను సాక్షి ఛానల్ కు ఆపాదించి జగన్మోహన్ రెడ్డిని భారతిని టార్గెట్ చేస్తూ రాష్ట్రంలో అల్లకల్లోలం సృష్టించి ప్రజల దృష్టిని మరల్చడానికి చంద్రబాబు ప్రభుత్వం రాజకీయం చేస్తుందని ఆమె విమర్శించారు.రామగిరి లో 9వ తరగతి బాలికపై 14 మంది ఆరు నెలల పాటు అత్యాచారం చేసినప్పుడు ,సాక్షాత్తు శ్రీవారి దివ్య క్షేత్రం తిరుపతి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నియోజకవర్గం పిఠాపురం, మంత్రి లోకేష్ నియోజకవర్గం మంగళగిరి, హోంమంత్రి అనిత నియోజకవర్గం పాయకరావుపేట ఇలా రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ చూసినా మహిళలు బాలికలపై దాడులు అత్యాచారాలు, హత్యలు నిత్యకృత్యం అయ్యాయని వీటిపై పెదవి విప్పని కూటమి నాయకులు మహిళా నాయకురాల్లు ప్రతిపక్షంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి ఛానల్ లో ఛానల్ కు సంబంధం లేని ఒక ప్రైవేటు వ్యక్తి చేసిన వ్యాఖ్యలపై అనవసర రాద్ధాంతం చేస్తూ తమ ఉనికిని కాపాడుకొనే ప్రయత్నం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. జగన్మోహన్ రెడ్డిని ఆయన భార్య వై. ఎస్ భారతిని యాంకర్ కొమ్మినేని ని లక్ష్యంగా చేసుకొని రాష్ట్రంలో గందరగోళాన్ని సృష్టిస్తున్నారని ఆమె విమర్శించారు. టిడిపిలో గొప్ప నాయకులుగా చెప్పుకునే హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ “ఆడది కనిపిస్తే ముద్దయినా పెట్టాలి కడుపు అన్నా చేయాలి “అని దివంగత కోడెల “కారు షెడ్డులో ఉండాలి ఆడవాళ్లు ఇంట్లో ఉండాలి” అని వ్యాఖ్యలు చేసి మహిళల పట్ల వారికున్న వైఖరిని చిన్నచూపును తెలియజేశారని అన్నారు. తెలుగుదేశం ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఒక మహిళ ఎంఆర్ఓ ను జుట్టు పట్టుకుని ఈడ్చి దాడి చేసినా చంద్రబాబు పట్టించుకోకపోగా బాధితురాలిని తప్పు పట్టడం గతంలో చూసామని అన్నారు.సాక్షాత్తు సీఎం తనయుడు నారా లోకేష్ విదేశాల్లో మహిళలతో అసభ్యంగా వ్యవహరించిన వీడియోలు ఫోటోలు గతంలోనే వెలుగులోకి వచ్చి సోషల్ మీడియాలో హల్ చల్ చేశాయని ఆమె గుర్తు చేశారు. అదేవిధంగా జగన్ తన కుమార్తెను చూసేందుకు లండన్ వెళ్ళినప్పుడు నారా లోకేష్ ఆయనపై చేసిన అనుచిత వ్యాఖ్యలు లండన్ మహిళలను అగౌరవపరిచే విధంగా లేవా? అనే ప్రశ్నించారు .రాష్ట్రం అంతటా మహిళలపై అత్యాచారాలు హత్యలు బాలికలపై రేపులు జరుగుతుండగా వాటిని పట్టించుకోని ప్రభుత్వం ఎవరో చేసిన వ్యాఖ్యలను వైసీపీ పార్టీకి



ఆపాదించే ప్రయత్నం చేస్తూ ప్రజలను మభ్య పెడుతూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని ఆమె విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో దిశ చట్టం ద్వారా బాలికల ఫోన్లో దిశ యాప్ ను డౌన్లోడ్ చేసి బాధిత మహిళలు బాలికలు ఆపదలో ఉంటే తక్షణం పోలీసులు స్పందించి వారిని రక్షించిన సంఘటనలు గత ప్రభుత్వంలో అనేకం చూసామని అటువంటి రక్షణ చట్టాలు గాని మహిళలకు రక్షణ కల్పించే ఉద్దేశం కానీ కూటమి ప్రభుత్వ పాలనలో లోపించాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలను గౌరవించలేని మహిళలకు బాలికలకు చిన్నారులకు రక్షణ కల్పించలేని ప్రభుత్వం రాష్ట్రాన్ని ఏ విధంగా రక్షించగలుగుతుందని ఆమె ప్రశ్నించారు.

# పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలి- జిల్లా ఎస్పీ హిమ బిందు

కాకినాడ జూన్ 9 : పిజి ఆర్ఎస్ అర్జీలు పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా ఎస్పీ హిమ బిందు పేర్కొన్నారు.. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో అర్జీ దారులు నుండి ఎస్పీ హిమ బిందు అర్జీలను స్వయంగా స్వీకరించారు. 59 మంది ఫిర్యాదు దారులు హాజరై తమ సమస్యలను జిల్లా ఎస్పీకి స్వయంగా తెలియచేసుకున్నారు.ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసు



కుని,సంబంధిత పోలీసు అధికారులతో నేరుగా మాట్లాడి, సకాలంలో సమస్యలు పరిష్కరించవలసిందిగా ఆదేశాలు, సూచనలు ఇచ్చారు.జిల్లా పోలీసు కార్యాలయానికి రాలేనటు వంటి ప్రజలు జిల్లాలోని పోలీసు స్టేషన్లలోను, సర్కిల్ కార్యా లయాలలోను, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని, ఆ ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి,సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# సాక్షి మీడియా అధినేత్రి భారతి రెడ్డి మహిళలోకానికి క్షమాపణ చెప్పాలి

## టిడిపి మహిళా నాయకులు డాక్టర్ రాయవరపు సత్యభామ

కాకినాడజూన్ 9 : రాజధాని అమరావతిపై ఆ ప్రాంత మహిళలపై జుగుప్సాకరమైన వ్యాఖ్యలు చేసి మహిళలను అవమానపరిచేలా ప్రసారం చేసిన సాక్షి మీడియా అధినేత్రి భారతి రెడ్డి మహిళలోకానికి క్షమాపణ చెప్పాలని టిడిపి మహిళా నాయకులు డాక్టర్రాయవరపు సత్యభామ డిమాండ్ చేశారు.సాక్షి మీడియాలో కొమ్మినేని శ్రీనివాసరావు నిర్వహించిన లైవ్ డిబేట్లో జర్నలిస్టు, విశ్లేషకుడు కృష్ణంరాజు రాజధాని అమరావతి ప్రాంత ప్రజలను వేశ్యలుగా సెక్స్ వర్కర్లుగా పేర్కొంటూ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆమె తీవ్రంగా ఖండించారు. అమరావతిని అక్కడి మహిళలని కించపరుస్తూ జుగుప్సాకరంగా మాట్లాడిన వారు సభ్య సమాజంలో జీవించడానికి అర్హులు కాదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళల్ని అవమానించడం జగన్ సహా వైకాపా నేతల పైశాచిక ఆనందానికి పరాకాష్ట అని అని పేర్కొన్నారు. జగన్ ఆయన సతీమణి భారతి రెడ్డి నివాసముంటున్న తాడేపల్లి ప్యాలెస్ రాజధాని పరిధిలో లేదా మరి అటువంటప్పుడు వారిని ఏమి అనాలి? అని నిలదీశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేపట్టిన అమరావతి రాజధాని పునర్ నిర్మాణ శంకుస్థాపన జరిగి దేశ ప్రధాని మోడీ సైతం రాజధానిని కొనియాడిన కొన్ని రోజులకే దేవతల రాజధాని అమరావతిని వేశ్యల రాజధాని అనడం దానిని సమర్థించడం ఎంతవరకు సబబు అని అన్నారు. వైసిపి కి ప్రజలు బుద్ధి చెప్పినా జగన్ ఇంకా తమ వైఖరి మార్చుకోకుండా మహిళల గురించి ఇలాంటి వ్యాఖ్యలు చేసిన వారిని ప్రోత్సహించడం దారుణం అన్నారు. మహిళల గౌరవ భంగం కలిగితే సొంత పార్టీ వారిని సైతం టిడిపి అధిష్టానం క్షమించదని భారతి పై వ్యాఖ్యలు చేసిన చేబ్రోలు కిరణ్ పై టీడీపీ అధిష్టానం ఆగ్రహం వ్యక్తం చేసి ఆయనను పార్టీ నుండి సస్పెండ్ చేసి అతనిపై కేసు పెట్టి అరెస్టు చేసి తన చిత్తశుద్ధిని తెలియజేసిందని ఆమె గుర్తు చేశారు. ప్రజల ఛీత్కారానికి గురై ప్రతిపక్ష హోదా కూడా కోల్పోయిన జగన్ అక్కసుతో ద్వేషంతో తన బ్లూ మీడియాతో విషం కక్కించే ప్రయత్నం చేస్తున్నాడని ఇటువంటి చర్యలు కొనసాగిస్తే ప్రజలు ఇప్పటికే 11 సీట్లు



ఇచ్చి అసెంబ్లీలో కూడా ముఖం చూపించలేని పరిస్థితిలోనికి పంపారని ఇక రాష్ట్రం నుండి కూడా సాగనంపుతారని హెచ్చరించారు.తక్షణం సాక్షి ఛానల్ జర్నలిస్టు కృష్ణంరాజు, కొమ్మినేని శ్రీనివాసరావు లను తక్షణం అరెస్టు చేయ్యాలని డాక్టర్ రాయవరపు సత్యభామ తెలుగు దేశం పార్టీ జిల్లా మహిళా నాయకులు డిమాండ్ చేశారు.

# పారిశుద్ధ్య కార్మికుల జీతాల మంజూరు బిల్లులో అలసత్వం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

## కాకినాడ స్పెషల్ సానిటేషన్ కార్మికుల బకాయి జీతాలు తక్షణమే చెల్లించాలి

కాకినాడ జూన్ 9 : మున్సిపల్ వర్కర్స్ ఏఐటీయూసీ అనుబంధ సంఘ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం కాకినాడ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నిరసన ధర్నా. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ప్రసాద్ ఈ ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ లో (ఆప్కాస్) పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తున్న కార్మికులకు మే నెల లో జీతాలు సగం సగం మాత్రమే పడ్డా యని, పారిశుద్ధ్య కార్మికులను చులకనగా చూస్తూవారికి మస్తర్లు వేయడంలో




సచివాలయ హెల్త్ సెక్రటరీ లు, ఇన్స్పెక్టర్ అలసత్వం వహించడం వల్ల, కేవలం వారి నిర్లక్ష్యం వల్ల వారికి జీతాలు తక్కువ పడ్డాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేషన్ అధికారులు మరలా బిల్లు పెట్టినఅది వస్తాయో రాయో సమాచారం కూడా తెలియదని మున్సిపల్ కార్యాల చుట్టూ ప్రదర్శన చేయవలసి వస్తుందని వస్తుందని, బిల్లులో అలసత్వం వహిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ,ముఖ్యంగా 12, 14 సర్కిల్లో పనిచేస్తున్న సచివాలయ హెల్త్ సెక్రటరీలు , ఇన్స్పెక్టర్ పై చర్యలు తీసుకుని వారి జీతాల నుండి రికవరీ చేసి కార్మికులకు జీతాలు మంజూరు చేయాలని ఆయన అన్నారు. కాకినాడ స్పెషల్ గా సానిటేషన్ గా పనిచేస్తున్న కార్మికులకు 4 నెలలుగా జీతాలు మంజూరు కాలేదని, జీతాలు సకాలంలో మంజూరు లేక కార్మికులు అప్పులఇబ్బ ందులకు గురవుతున్నారని, కాకినాడ నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ జోక్యం చేసుకొని తక్షణమే స్పందించి వారికి జీతాలు మంజూరు చేయాలని ఆయన అన్నారు. పర్మనెంట్ ఎంప్లాయిస్ కి యూనిఫామ్, రైన్ కోట్స్, సబ్బులు, నూనెలు మంజూరు చేయాలని, సర్వీస్ పే స్కేల్ అమలు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బంగారు రాజేష్, జనపల్లి అప్పన్న, కటారి నాగేశ్వరరావు, కే రవీంద్ర, నాగేశ్వరరావు, సింగంపల్లి దుర్గ, గాది వరలక్ష్మి, ఎం అప్పారావు, లండ కావయమ్మ, దుర్గాప్రసాద్ తదితర సభ్యులు పాల్గొన్నారు

# “షైనింగ్ స్టార్స్” (ప్రతిభ అవార్డులు) అవార్డ్స్-2025

రాజమహేంద్రవరంజూన్ 9 : రాజమహే ంద్రవరం శ్రీ త్యాగరాజ నారాయణ దాస సేవా సమితి ఫంక్షన్ హాల్ లో విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తూర్పుగోదావరి జిల్లాకు స%శీ%బంధించి పదవ తరగతి మరియు ఇంటర్ లలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు




“షయినింగ్ స్టార్స్” (ప్రతిభ అవార్డులు) అవార్డ్స్-2025, మెడల్స్, అభినందన పత్రాలను విద్యార్థులకు అందించి, సత్కరించి, శుభాకాంక్షలు తెలిపిన జల వనరులు శాఖ మంత్రి, తూర్పుగోదావరి జిల్లా ఇంచార్జ్ మ%శీ%త్రి నిమ్మల రామనాయుడు,టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేష్,అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ శ్రీమతి పి. ప్రశాంతి ఐ ఏ ఎస్, రాజమహేంద్రవరం మునిసిపల్ కమీషనర్, జాయింట్ కలెక్టర్, ఉపాధ్యాయులు.ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా విద్యా శాఖ అధికారులు, అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్టూడెంట్స్ పాల్గొన్నారు.

# చొల్లంగి, తాళ్లరేవు గ్రామ తెలుగుదేశం పార్టీ కమిటీల నియామకం




తాళ్లరేవు జూన్ 9 : ముమ్మిడివరం నియోజకవర్గం తాళ్ళరేవు మండలం చొల్లంగి, తాళ్ళరేవు గ్రామ పంచాయతీ ల్లో తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా ఈరోజు ముమ్మిడివరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ పరిశీలకులు కాల సత్తిబాబు, మాజీ శాసనసభ్యులు చెల్లి వివేకానంద, రాష్ట్ర కార్యదర్శి గుత్తుల సాయి, చెల్లి అశోక్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు చొల్లంగి గ్రామ తెదేపా అధ్యక్షుడు పుల్లకూర త్రిమూర్తులు, ప్రధాన కార్యదర్శి గరే లక్ష్మీ నారాయణ, తాళ్ళరేవు గ్రామ తెదేపా అధ్యక్షుడు కుడిపూడి దుర్గా ప్రసాద్, ప్రధాన కార్యదర్శి వడ్డి విజయ్ కుమార్, ఉపాధ్యక్షురాలు పెన్నాడ వేణు ఎన్నికైనారు, ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జి టేకుమూడి లక్ష్మణరావు, మందాల గంగ సూర్యనారాయణ, రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వాహక కార్యదర్శి ధూళిపూడి వెంకటరమణ (బాబి), మండల ప్రధాన కార్యదర్శి కట్టా త్రిమూర్తులు, నడింపల్లి వినోద్, సూరిబాబు, సత్తిబాబు, వాసంశెట్టి శ్రీనివాస్, జక్కల ప్రసాద్, వుంగరాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా పరిశీలకులు సత్తిబాబు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలు మరియు పథకాల పై ప్రతీ కార్యకర్త అవగాహన కలిగి ప్రజలతో మమేకమై ఉండాలన్నారు.

# కేంద్రమంత్రికి లేఖాస్త్రాలు

కాకినాడ జూన్ 9 : భారతీయ తపాలా విశ్రాంత ఉద్యోగులు కేంద్ర మంత్రికి లేఖాస్త్రాలు సంధిం చారు.ఆల్ ఇండియా పోస్టల్%డ% ఆర్ఎమ్ఎస్ పెన్షనర్స్ అసోసియేషన్ కేంద్ర కమిటీ పిలుపు మేరకుఎస్ 3వ విడతలో భాగముగా 113 పెన్షనర్లు కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్యకి డిమాండ్స్ సాధన కోసం 5రూపాయల కవర్ లో ఎవరికీ వారు డైరెక్ట్ పోస్ట్ చేశారు. అల్ ఇండియా పోస్టల్ %డ% ఆర్.ఏం. ఏస్. పెన్సనర్స్ అసోసియేషన్ కాకినాడ డివిజన్ తరపున ప్రెసిడెంట్ జి.వి లక్ష్మీ నారాయణ, కార్యదర్శి తురగా సూర్యారావు, ఫైనాన్స్ కార్యదర్శి సిహెచ్ రామారావు కాకినాడ ప్రధాన తపాలా కార్యాలయం వద్ద




ఉన్న పోస్టల్ డబ్బాలో వేసినారు, ఈకార్య క్రమంలో అసోసియేషన్ తరపున ప్రెసిడెంట్.జివి. లక్ష్మీనారాయణ కార్యదర్శి.తురగా సూర్యారావు ఫైనాన్స్ కార్యదర్శి సిహెచ్ రామారావు నాయకత్వం వహించారు.

# ప్రతిభా పురస్కార అవార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చినరాజప్ప




పెద్దాపురం జూన్ 9 : కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నియోజకవర్గం, బాలాజీ చెరువు సెంటర్, టీటీడీ కల్యాణమండపం నందు “ఎస్ఎస్సి – 2025” ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు “ప్రతిభా పురస్కార అవార్డులు” పంపిణి కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ మరియు గౌరవ మంత్రివర్యులు శ్రీ పొంగూరు నారాయణ , కాకినాడ జిల్లా కలెక్టర్ మరియు పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప మరియు కాకినాడ జిల్లా ఇతర నియోజకవర్గాల ఎమ్మెల్యేలు మరియు కూటమి నాయకులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హెచ్చరిక.. కరోనాను మించిన మరో మహమ్మారికి పురుడుపోస్తున్న చైనా!

అమరావతి : చైనా ఆగ్రో టెర్రరిజానికి పాల్పడుతోందని గతవారం అమెరికా ఖీదీ× డైరెక్టర్ కశ్యప్ పటేల్ చేసిన సంచలన ప్రకటన కలకలం రేపింది. చైనాకు చెందిన ఇద్దరు సైంటిస్టులను అమెరికాలో అరెస్ట్ చేయడంతో ఈ కుట్ర బయటపడిందని కశ్యప్ పటేల్ చెప్పారు. అయితే, డ్రాగన్ కంట్రీ విషయంలో ఇక్కడితో ఆగిపోవద్దని గోర్డాన్ చాంగ్ చెబుతున్నారు. అమెరికాలో స్థిరపడిన ఈయన ఒక లాయర్. రాజకీయ విశ్లేషకుడు.డ్రాగన్ కంట్రీ నుంచి వస్తున్న డేంజర్ సిగ్నల్‌ను అగ్రరాజ్యం ఏమాత్రం తేలిగ్గా తీసుకోవద్దని గోర్డాన్ చాంగ్- ఒక అమెరికా టీవీ ఛానెల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చారు. దీంతో చైనా ఫంగస్ ఎంత డేంజర్ అన్న చర్చ మళ్లీ మొదలైంది. చైనా ఫంగస్‌పై అమెరికా అనలిస్ట్ గోర్డాన్ చాంగ్ హెచ్చరిక జారీ చేశారు. అమెరికా ఏమాత్రం అప్రమత్తంగా లేకున్నా.. కరోనాను మించిన మహమ్మారి రావడం ఖాయం అని గోర్డాన్ చాంగ్ అన్నారు. ఫుసేరియమ్ గ్రామినీరమ్ ఫంగస్‌ను తేలిగ్గా తీసుకోవద్దని ఆయన అన్నారు. చైనా ఆగ్రో టెర్రరిజమ్‌ను అరికట్టాలంటే.. ఆ దేశంతో అమెరికా సంబంధాలు తెంచుకోవాలి చాంగ్ పిలుపునిచ్చారు. లేకపోతే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోక తప్పదని చాంగ్ హెచ్చరించారు.తక్షణ జాగ్రత్తలు తీసుకోకపోతే కోవిడ్-19 మహమ్మారి కంటే తీవ్రమైన సంక్షోభాన్ని దేశం ఎదుర్కోవలసి వస్తుందని సూచిస్తూ అమెరికాకు చెందిన ప్రముఖ చైనా విశ్లేషకుడు హెచ్చరిక జారీ చేశారు. ఇద్దరు చైనా జాతీయులు యునైటెడ్ స్టేట్స్‌లోకి ప్రమాదకరమైన ఫంగస్‌ను అక్రమంగా రవాణా చేశారనే ఆరోపణలు వచ్చిన కొద్దిసేపటికే ఆయన ఈ మేరకు వ్యాఖ్యానించారు. జున్యోంగ్ లియు (34), అతని పార్ట్‌నర్ యుంకింగ్ జియాన్ (33) అక్రమంగా అమెరికాకు డేంజరస్ ఫంగస్ తరలిస్తూ పట్టుబడిన సంగతి తెలిసిందే.ఇది గోధుమ, బార్లీ, మొక్కజొన్న, వరి వంటి పంటలను ప్రభావితం చేసే వినాశకరమైన ఫంగస్. ఇది 'హెడ్ బ్లైట్' కు కారణమయ్యే ఫంగల్ వ్యాధికారకమైన ఫ్యూసేరియం గ్రామినారమ్. ఈ ఫంగస్ సంభావ్య వ్యవసాయ ఉగ్రవాద ఏజెంట్‌గా గుర్తించారు. ఇది ఏటా బిలియన్ల వ్యవసాయ నష్టాలకు కారణమవుతుందని %ఖూ% న్యాయ శాఖ గుర్తించింది. ఇది మానవులకు, జంతువులకు ఆరోగ్య ప్రమాదాలను కూడా కలిగిస్తుందని అన్నారు. వాంతులు, కాలేయం దెబ్బతినడం, పునరుత్పత్తి వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే లక్షణాలను కలిగిస్తుంది. ఫంగస్




స్మగ్లర్లు గతంలో చైనాలో ఫంగస్‌ను అధ్యయనం చేశారని, బయోసెక్యూరిటీ ఉల్లంఘనల గురించి హెచ్చరికలు లేవనెత్తాయని పరిశోధకులు వెల్లడించారు.

# ఏపీలో వేస్ట్‌గా పడేసే ఈ గింజలకు మంచి డిమాండ్.. ఏకంగా రూ.కోట్లలో వ్యాపారం



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో చింత గింజలకు భారీగా డిమాండ్ పెరిగింది. చిత్తూరు, శ్రీసత్యసాయి జిల్లాల్లో కోట్లాది రూపాయల వ్యాపారం జరుగుతోంది. చింత గింజల పొడి కీళ్ల నొప్పులకు దివ్య ఔషధంగా పనిచేస్తుండటంతో ఫార్మా కంపెనీలు, వస్త్ర తయారీదారులు దీనిని ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. దీంతో గింజల ధరలు పెరగడంతో వేలాది మందికి ఉపాధి లభిస్తోంది. తమిళనాడు, కర్ణాటక, కేరళ నుంచి దిగుమతి చేసుకుని పొట్టు తీసి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో చింత గింజలకు డిమాండ్ పెరిగింది.. ఏకంగా రూ.కోట్లలో వ్యాపారం నడుస్తోంది. దక్షిణాదిలో చింత గింజల వ్యాపారం చాలా పేరు పొందింది. ఈ చింత గింజలకు ఏడాది పొడవునా డిమాండ్ ఉంటుంది.. వీటిని అమ్మేవారు చాలా తక్కువగా ఉన్నారు. ఇప్పుడు చింతపండు ధరలు పెరుగుతున్నాయి.. అందుకే చింత గింజల ధరలు కూడా పెరుగుతున్నాయి. ఈ వ్యాపారం ఏటా కోట్ల రూపాయలు జరుగుతుంది.. వేలాది మందికి ఉపాధి కల్పిస్తోంది. ఈ వ్యాపారం ఏపీలోని చిత్తూరు జిల్లా పుంగనూరు, శ్రీసత్యసాయిజిల్లా హిందూపురంలో జరుగుతోంది. చింత గింజల పొడి కీళ్ల నొప్పులు, మోకాళ్ల నొప్పులకు మంచి మందుగా పనిచేస్తుంది. ఇతర దేశాల్లోని ఫార్మా కంపెనీలు, పట్టు వస్త్రాల తయారీ, రంగుల కంపెనీలు కూడా ఈ పొడిని ఎక్కువగా ఉపయోగిస్తున్నారు.గతంలో కిలో చింత గింజలు ధర రూ.30-35 మధ్యలో ఉండేది.. కానీ ఈ ఏడాది కిలో చింత గింజలు రూ.40 నుంచి రూ.44 వరకు నడుస్తోంది. ఏపీకి పొరుగున ఉండే తమిళనాడు, కర్ణాటక, కేరళ నుంచి చింత గింజలను పుంగనూరుకు తెప్పిస్తారు. అక్కడ వాటి పొట్టు తీసే ప్రక్రియ ఉంటుంది. పుంగనూరులోనే పొట్టు తీసే మిషన్లు ఎక్కువగా ఉన్నాయి. ఆ గింజలను హిందూపురం, మధురై, చెన్నై, బెంగళూరు, గుజరాత్, సూరత్, అహ్మదాబాద్‌లకు పంపిస్తారు. అక్కడ పొడి చేసే మిషన్లు కూడా ఉన్నాయి. అందుకే చింత గింజల్ని అక్కడికి పంపిస్తున్నారు.చిత్తూరు జిల్లా పుంగనూరులో 12 మిషన్ల ద్వారా రోజుకు 200 టన్నుల చింత గింజలను పొట్టు తీసి ప్రక్రియ నడుస్తోంది. అనంతరం గింజల్ని వేరే ప్రాంతాలకు పంపుతున్నారు. ఫార్మా కంపెనీలు మందుల తయారీలో ఈ పొడిని ఉపయోగిస్తారు. వీటితో పాటుగా రంగుల తయారీకి, పట్టు వస్త్రాలకు గంజి పెట్టడానికి వీటిని ఉపయోగిస్తారు. వీటితో పాటుగా పేపర్, ప్లైవుడ్, మస్కిటో కాయిల్స్, ప్లాస్టిక్ వస్తువుల తయారీకి, జూట్ పరిశ్రమలో కూడా ఈ చింత గింజల పొడిని వినియోగిస్తారు. అంతేకాదు కీళ్ల నొప్పులు, మోకాళ్ల నొప్పులకు చింత గింజల పొడి మంచి మందు అని చెబుతున్నారు. చింత గింజల వ్యాపారంతో చాలామంది ఉపాధి పొందుతున్నారు.

# చర్లపల్లి చెరువు ఒడ్డున క్వింటాళ్లకొద్దీ చేపలు దహనం.. కారణం ఏంటంటే..?



హైదరాబాద్ : చర్లపల్లి చెరువులో స్థానిక మత్స్యకారులు వేలకొలది 'రాక్షసి' చేపలను కాల్చివేశారు. స్థానిక పర్యావరణ సమతుల్యతను దెబ్బతీయటం, మంచినీటి చేపల్ని వేటాడుతుండటంతో వాటిని పట్టి కాల్చేశారు. ఈ చేపలు ఇతర చేపలను, గుడ్లను తినడమే కాకుండా.. నీటిలోని ఆక్సిజన్‌ను అధికంగా వినియోగించి, మత్స్యకారుల వలలను కూడా పాడు చేస్తున్నాయి. మార్కెట్‌లో వీటికి విలువ లేకపోవడంతో జీవనోపాధి కోల్పోయిన మత్స్యకారులు చేసేదేమీ లేక వాటిని దహనం చేశారు.హైదరాబాద్ నగరంలోని సుందరమైన చర్లపల్లి చెరువు తీరంలో ఆదివారం ఉదయం కాలి బూడిదైన వేలకొలది చేపల అవశేషాలు కనిపించాయి. సగం కాలిపోయిన కొన్ని చేపలు చెరువు నీటిలోకి తిరిగి వెళ్లేందుకు ప్రయత్నించటం కనిపించింది. ఈ చేపలను స్థానిక మత్స్యకారులే కాల్చివేశారు. దానికి కారణాలు కూడా వెల్లడించారు. దహనం చేసిన చేపలు.. పర్యావరణానికి ముప్పు అయిన డెవిల్ ఫిష్ (రాక్షసి చేపలు) అని చెప్పారు. ఇవి చెరువులో మంచినీటి చేపల్ని తినేస్తుడంటంతో వాటిని పట్టి కాల్చినట్లు తెలిపారు. గత కొన్ని నెలలుగా చర్లపల్లి చెరువులో ఈ రాక్షసి చేపల సంతతి విపరీతంగా పెరిగిందని అన్నారు. అవి మంచినీటి చేపల్ని తినేస్తుండటంతో మరో మార్గం లేక వాటిని పట్టి దహనం చేసినట్లు చెప్పారు.'కొన్ని నెలల క్రితం ప్రభుత్వ అధికారులు మాకు చేప పిల్లలను ఇచ్చారు. చాలా ఆశతో వాటిని చెరువులో వదిలాం. అయితే రాక్షసి చేపలు లార్వా రూపంలో చెరువులోకి వచ్చాయి. అవి మంచినీటి చేపల్ని పూర్తిగా తినేశాయి. ప్రస్తుతం చెరువులో మంచినీటి చేపలు లేవు. కేవలం వేలకొద్దీ రాక్షసి చేపలు మాత్రమే ఉన్నాయి. అందుకే వీటిని పట్టి తగులబెట్టాల్సి వచ్చింది. ఇది తప్ప మాకు మరో మార్గం కనిపించలేదు.' అని చర్లపల్లి మత్స్యకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఈగ సత్యనారాయణ, కార్యదర్శి విజయ్ కుమార్ వివరించారు.హైదరాబాద్‌లోని లాబొరేటరీ ఆఫ్ కన్జర్వేషన్ ఆఫ్ ఎండేంజర్డ్ స్పీసీస్ , జజవీదీ ఈ చేప జాతి గురించి వివరించింది. జజవీదీ పరిశోధన ప్రకారం. ఈ జాతి చేపల్ని మనదేశంలోకి అలంకరణ కోసం, అక్వేరియంలను శుభ్రం చేసేందుకు తీసుకొచ్చారు. ప్రస్తుతం ఈ జాతి చేపలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో సహా తూర్పు కనుమలలోని 60-65 శాతం జల వనరులకు విస్తరించింది. రాక్షసి చేపలు.. చెరువులు, కుంటల్లోని స్థానిక చేపలను వేటాడటం, కీలకమైన ఆక్సిజన్‌ను ఎక్కువగా వినియోగించటం వల్ల స్థానిక పర్యావరణ వ్యవస్థలను తీవ్రంగా దెబ్బతీస్తోంది.రాక్షసి చేపలు అత్యంత ఆకలిగొన్న సర్వభక్షకాలు, ఇవి స్థానిక చేప జాతులను, చేప గుడ్లను, చనిపోయిన కళేబరాలను కూడా తింటాయి. ఇది సహజ ఆహారపు గొలుసు పర్యావరణ వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీస్తుంది. స్థానిక చేపల సంఖ్యను గణనీయంగా తగ్గిస్తుంది. ఇవి నీటిలో కరిగిన ఆక్సిజన్‌ను మొత్తం వినియోగిస్తాయి. తక్కువ ఆక్సిజన్ పరిస్థితులను సృష్టిస్తాయి. ఇది ఇతర జల జీవనానికి హానికరం. రాక్షసి చేపలు వాటి భయంకరమైన పదునైన పళ్లతో, బలమైన కవచ శరీరాలతో ఉంటాయి. ఇవి మత్స్యకారుల వలకు చిక్కుకున్నప్పుడు వలలను కొరికేసి దెబ్బతీస్తాయి. వాటిని మార్కెట్‌లో ఎవరూ కొనరు. వాటి వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదు.

# తిరుమల తరహాలో విజయవాడ దుర్గగుడిలో భక్తులకు బంపరాఫర్.. రూపాయి కట్టక్కర్లేదు, దర్శనం, వసతి గది!

అమరావతి : విజయవాడ దుర్గమ్మ ఆలయంలో ఇకపై



భక్తులకు సరికొత్త అనుభూతి! తిరుమల తరహా సేవలను ఇక్కడ కూడా అందుబాటులోకి తెస్తున్నారు. భక్తులకు సేవ చేసే అవకాశం కల్పిస్తూ, ఆలయ ఈవో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఉచిత వసతి, భోజనంతో పాటు మరిన్ని సౌకర్యాలు కూడా ఉన్నాయి. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి! మరిన్ని వివరాల కోసం టోల్ ఫ్రీ నంబర్‌కు వెంటనే కాల్ చేయండి.విజయవాడ దుర్గమ్మ భక్తులకు అద్భుత అవకాశం కల్పించింది ప్రభుత్వం. తిరుమల శ్రీవారి ఆలయం తరలహాలో విజయవాడ కూడా దుర్గమ్మ సేవ కోసం భక్తులు, సేవా బృందాలకు అవకాశం కల్పించారు. ఈ మేరకు ఆసక్తి ఉన్నవారు వెంటనే తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఈవో శీనానాయక్ కోరారు.. ఈ మేరకు ఆలయం రాజగోపుర ప్రాంగణంలో కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీని కోసం త్వరలో ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశాన్ని కల్పిస్తామన్నారు. దుర్గమ్మ ఆలయంలో భక్తుల దర్శన క్యూలైన్లు,అన్నప్రసాదం, ఆర్జిత సేవలు, ఉచిత ప్రసాదం పంపిణీ, ఉపాలయాలు, సమాచార కేంద్రం, ప్రసాదాల కౌంటర్లు, సామాన్లు భద్రపరిచే గదులు, ఉచిత బస్సు, పార్కింగ్ క్రమబద్ధీకరణ, అభిప్రాయాల సేకరణ వంటి సేవలు అందించేందుకు సేవకులకు అవకాశం కల్పిస్తారు. ఈ సేవలో పాల్గొన్న భక్తులకు దర్శనం, వసతి, భోజన సదుపాయాల వంటివి నిబంధనల మేరకు ఉంటాయి.. దాదాపుగా ఉచితంగా ఉండొచ్చంటున్నారు. మరిన్ని వివరాలకు టోల్ ఫ్రీ నంబరు 1800 425 9099లో సంప్రదించాలని సూచించారు ఆలయ ఈవో శీనానాయక్.దుర్గమ్మ సేవకులకు వసతి, భోజనం ఏర్పాటుతో పాటుగా వారితో సేవ చేయించాల్సిన ప్రదేశాలకు దేవస్థానం వాహనాల్లో తీసుకెళ్తారు. అలాగే సేవ పూర్తయిన తర్వాత అమ్మవారి దర్శనం చేయించి, ప్రసాదం ఇస్తారు. సామూహిక వేద ఆశీర్వచనం కూడా ఇప్పిస్తారు. రోజుకు 200 మంది సేవలో పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సేవా విభాగం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది.. ఈ మేరకు దీని కోసం ఒక ఏఈవో , ఒక సూపరింటెండెంట్, ఒక గుమస్తాను నియమించాలని ప్లాన్ చేస్తున్నారు. ఈ సేవలపై ఐవీఆర్ఎస్‌లో భక్తులు చెప్పిన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకు న్నారు. దుర్గగుడితో పాటు దాని అనుబంధంగా ఉన్న అన్ని ప్రదేశాల్లో సేవకులు అందుబాటులో ఉంటారు. అంతేకాదు కనకదుర్గా నగర్‌లో వాహనాల పార్కింగ్ దగ్గర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సెక్యూరిటీ గార్డులకు, భక్తులకు చిన్న, చిన్న గొడవలు జరుగుతున్నాయి. అందుకే సెక్యూరిటీ గార్డులకు సహాయకులుగా ఈ సేవకులను నియమిస్తారు. మరోవైపు విజయవాడ దుర్గాఘాట్ దగ్గర కృష్ణానదిలో భక్తులు స్నానాలు చేసిన తర్వాత అక్కడే బస్సు ఎక్కుతారు. దుర్గాఘాట్‌తో పాటు రైల్వేస్టేషన్, పీఎన్‌బీఎస్ దగ్గర బస్సు ఎక్కేటప్పుడు భక్తులు ఒకరినొకరు తోసుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. అందుకే ఈ మూడు పాయింట్లలో సేవకులను నియమిస్తారు. వారు భక్తులను ఒక క్యూలో నిలబెట్టి ఒకరి తర్వాత మరొకరిని బస్సు ఎక్కించేలా ప్లాన్ చేస్తున్నారు. దర్శన క్యూలైన్లు, ఆర్జిత సేవలు, ఆలయం దగ్గర కూడా సేవకుల్ని నియమించాలని భావిస్తున్నారు. మొత్తం మీద తిరుమల తరహాలో విజ యవాడ ఇంద్రకీలాద్రిపై కూడా సేవకులు అందుబాటులోకి రానున్నారు.

# వివాహేతర సంబంధం.. ప్రియురాలి మృతిని తట్టుకోలేక ప్రియుడి ఆత్మహత్య

హైదరాబాద్: మెదక్ జిల్లా హవేళిఘనపూర్ మండలంలో వివాహేతర సంబంధం రెండు కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపింది. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి వివాహితతో అక్రమ సంబంధం కొనసాగించగా.. విషయం బయటకు తెలియటంతో ముందు సదరు వివాహిత ఆత్మహత్య చేసుకుంది. దీంతో ఆమె మృతిని తట్టుకోలేక ప్రియుడు కూడా సూసైడ్ చేసుకున్నాడు. దీంతో రెండు కుటుంబాల్లోనూ తీవ్ర విషాదం అలుముకుంది.వివాహేతర సంబంధాలు పచ్చని కాపురాల్లో చిచ్చు పెడుతున్నాయి. కుంటుబాలను బలి తీసుకుంటున్నాయి. క్షణికావేశంలో చేస్తున్న తప్పులకు అభం శుభం తెలియని చిన్నారులను అనాథలను చేస్తున్నాయి. తాజాగా.. మెదక్ జిల్లా హవేళిఘనపూర్ మండలంలో వివాహేతర సంబంధం రెండు కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. పెళ్లై అప్పటికే భర్త, పిల్లలు ఉన్నా.. వివాహేతర సంబంధాన్ని కొనసాగించారు. ఈ విషయం బయటకు తెలియటంతో అవమాన భారంతో మొదట ప్రియురాలు, ఆ తర్వాత ఆమె మృతిని తట్టుకోలేక ప్రియుడు ఇలా ఒకరి తర్వాత ఒకరుగా ప్రాణాలు తీసుకున్నారు.వివరాల్లోకి వెళితే.. హవేళిఘనపూర్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన నరేష్



(31)కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అదే గ్రామానికి చెందిన మరో వివాహితతో నరేష్ కొంతకాలంగా వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడు. ఆ వివాహితకు కూడా భర్త, ఇద్దరు పిల్లలు ఉన్నారు. వీరి వ్యవహారం గ్రామస్తులకు తెలియడంతో గతంలో పెద్ద మనుషులు పంచాయితీ పెట్టి మందలించారు. అయినప్పటికీ వారి అక్రమ సంబంధం కొనసాగుతూనే ఉంది. కొంతకాలంగా మానసిక సమస్యలతో బాధపడుతున్న ఆ వివాహిత జూన్ 2న ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. మరుసటి రోజు ఇంటికి వచ్చిన కుటుంబ సభ్యులు ఆమెను గమనించి వెంటనే ఆసుపత్రికి తరలించారు. అప్పటి నుంచి చికిత్స పొందుతూ శనివారం రాత్రి ఆమె మృతి చెందింది.ఈ విషయం తెలుసుకున్న ఆమె ప్రియుడు నరేష్ తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. ప్రియురాలి దహన సంస్కారాలు జరుగుతున్న సమయంలోనే లింగ్సాన్‌పల్లి శివారులోని అటవీ ప్రాంతానికి వెళ్లి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఒకరి తర్వాత ఒకరు ఆత్మహత్య చేసుకోవడం గ్రామంలో విషాద ఛాయలు నింపింది. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. కాగా, ఈ ఘటన వివాహేతర సంబంధాల వల్ల కుటుంబాలు ఎలా ఛిద్రమవుతున్నాయో మరోసారి తెలియజేసింది. ప్రస్తుత సమాజంలో వివాహేతర సంబంధాలు పెరుగుతున్నాయి. అవి పచ్చని సంసారాలను కూల్చి ఎన్నో జీవితాలను నాశనం చేస్తున్నాయి.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం.. హైదరాబాద్‌కు ప్రభాకర్ రావు..

హైదరాబాద్: తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక నిందితుడు, మాజీ ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు అమెరికా నుంచి హైదరాబాద్‌కు చేరుకున్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఆయన విచారణకు హాజరుకానున్నారు. గత ప్రభుత్వంలో ఎస్ఐబీ చీఫ్‌గా ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రభాకర్ రావును నేడు జూబ్లీహిల్స్‌లోని సిట్ ప్రశ్నించనుంది. ఆయన విచారణతో ఈ కేసులో మరిన్ని కీలక వివరాలు వెలుగులోకి వస్తాయని సిట్ భావిస్తోంది.తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు, మాజీ ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు అమెరికా నుండి తిరిగి హైదరాబాద్ చేరుకున్నారు. తెలంగాణ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అమెరికాలోనే ఉన్న ఆయన.. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసులో విచారణకు హాజరయ్యేందుకు హైదరాబాద్ వచ్చారు. ఇప్పటి వరకు యూఎస్‌లో ఉన్న ప్రభాకర్ రావు .. జూన్ 10లోపు విచారణకు హాజరవుతానని పోలీసులకు గతంలోనే తెలిపారు. దీంతో ఆదివారం (జూన్ 8) ఎమిరేట్స్ ఫ్లైట్‌లో దుబాయ్ మీదుగా హైదరాబాద్ చేరుకున్నారు. ప్రభాకర్ రావుపై లుక్ ఔట్ నోటీసులు ఉండటంతో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ఇమ్మిగ్రేషన్ ప్రక్రియ జరిగింది. ఇమ్మిగ్రేషన్ అధికారులు విచారణ అధికారికి సమాచారం ఇవ్వగా.. క్లియరెన్స్ వచ్చిన తర్వాతే ప్రాసెస్ మొదలుపెట్టారు.ఇవాళ జూబ్లీహిల్స్‌లోని సిట్ (ప్రత్యేక దర్యాప్తు బృందం) ముందు ప్రభాకర్ రావు హాజరుకానున్నారు. ఈ కేసులో ఆయన కీలక సూత్రధారిగా భావిస్తున్నారు. గత ప్రభుత్వంలో ఎస్ఐబీ చీఫ్‌గా పనిచేసిన సమయంలో ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడినట్లు ఆయనపై ఆరోపణలు ఉన్నాయి. ప్రభాకర్ రావు విచారణతో ఈ కేసులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వస్తాయని సిట్ బృందం భావిస్తోంది. గత ప్రభుత్వంలో ఎవరు చెబితే ట్యాపింగ్ జరిగిందనే అంశంపై, అలాగే ఎంతమంది రాజకీయ, సినీ ప్రముఖులు, న్యాయమూర్తులు, జర్నలిస్టుల ఫోన్లు ట్యాప్ చేశారనే కోణంలో సిట్ అధికారులు దర్యాప్తు చేయనున్నారు. గత ఎన్నికల్లో ప్రతిపక్షాలకు ఆర్థిక సహాయం చేసిన వారి ఫోన్‌లను కూడా ట్యాప్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.కాగా, ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు చేస్తున్న సిట్ కార్యాలయాన్ని మాసబ్‌ట్యాంక్ నుండి మళ్లీ జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు మార్చారు. గత



రెండు నెలల పాటు వెస్ట్ జోన్ డీసీపీ కార్యాలయం నుండి సిట్ పనిచేసింది. ప్రభాకర్ రావు విచారణకు హాజరవుతున్న నేపథ్యంలో ఈ కార్యాలయ మార్పు ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే విచారణ తర్వాత ఏం జరగనుందనేది ఆసక్తిగా మారింది. ఇప్పటికే ఈ కేసులో పలువురు పోలీస్ ఉన్నతాధికారులు అరెస్ట్ అయి రిమాండ్‌లో ఉన్నారు. ఈ నేపథ్యంలో ప్రభాకర్ రావు విచారణ ఉత్కంఠ రేపుతోంది.

# కదులుతున్న ట్రైన్ నుంచి పడిపోయిన 10 మంది ప్రయాణికులు.. ఆ తర్వాత ఏం జరిగిందంటే?

ముంబై : మహారాష్ట్రలోని ముంబ్రాలో సోమవారం (జూన్ 9) దారుణం చోటు చేసుకుంది. కదులుతున్న లోకల్ రైలులో నుంచి 10 మందికి పైగా ప్రయాణికులు అమాంతం కింద పడిపోయారు. ఈ ఘటనలో ఐదుగురు అక్కడికక్కడే మరణించారు. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. థానే జిల్లాలోని ముంబ్రా – దివా స్టేషన్ల మధ్య ఈ సంఘటన జరిగింది. వీరు ప్రయాణిస్తున్న రైలులో రద్దీ కారణంగా ఈ ప్రమాదం జరిగింది. పరిమితికిమించి ప్రయాణికులు రైలు ఎక్కడం వల్ల లోపల చోటులేకుండా ఫుట్‌బోర్డుపై అధిక మంది వేలాడుతూ ప్రయాణించారు. ఉదయం 10 గంటల ప్రాంతంలో రెండు రైళ్లు వ్యతిరేక దిశల్లో ఒకదానికొకటి దాటుతుండగా.. పుడ్‌బోర్డుపై వేలాడుతున్న పది మంది పట్టుతప్పి కింద పడిపోయినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. రైలు ముంబ్రా స్టేషన్ గుండా వెళుతుండగా ఈ సంఘటన చోటు చేసుకుంది. క్రాసింగ్ సమయంలో పైకి క్రిందికి వెళ్ళే రెండు రైళ్ల ఫుట్‌బోర్డులపై నిలబడి ఉన్న ప్రయాణికులు ఢీకొనడం ప్రమాదానికి కారణంగా తెలుస్తుంది. వ్యతిరేక దిశల్లో వెళ్లే రైళ్లలో ఫుట్ బోర్డు అంచున నిలబడిన ప్రయాణించే ప్రయాణికులు ఢీకొని బ్యాలెన్స్ కోల్పోయారని సెంట్రల్ రైల్వే సీపీఆర్ఓ స్వప్నిల్ ధన్‌రాజ్ నీలా తెలిపారు. ఈ ఘటనలో గాయపడిన వారిని థానే సివిల్ హాస్పిటల్, కళ్యాణ్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించారు. క్షతగాత్రుల్లో కొంతమంది ప్రయాణికుల పరిస్థితి విషమంగా ఉన్నట్లు రైల్వేశాఖ తెలిపింది. రైల్వే యంత్రాంగం ప్రమాదంపై దర్యాప్తు ప్రారంభించింది. ఈ ప్రమాదం కారణంగా పలు సెంట్రల్ రైల్వే స్థానిక రైలు సర్వీసులు రద్దయ్యాయి. ముంబ్రా–దివా విభాగంలో కార్యకలాపాలు కొంతకాలంగా నెమ్మదిగా ఉండటం వల్ల ప్రయాణికులకు అసౌకర్యానికి గురవుతున్నారు. త్వరలోనే సేవలను పునరుద్ధరించడానికి రైల్వేలు చర్యలు చేపట్టింది. కాగా ప్రతిరోజూ 80 లక్షల మంది ప్రయాణికులు ముంబై లోకల్ రైళ్లలో ప్రయాణిస్తుంటారు.



# చెత్త వేసేందుకు వెళ్లిన వ్యక్తికి బండిలో కనిపించిన పాలిథిన్ కవర్.. ఓపెన్ చేసి చూడగా..



నెల్లూరు: జిల్లా పొదలకూరు మండలం చెన్నారెడ్డిపల్లికి చెందిన రామకృష్ణ అనే రైతు ఇటీవల తన బంగారు నగలు తాకట్టు పెట్టి బ్యాంకులో రూ. 86 వేలు లోన్ తీసుకున్నాడు. ఈ డబ్బును బైక్ ముందు కవర్‌లో పెట్టుకుని వెళ్తూ మధ్యలో భోజనం కోసం ఆగాడు. ఈ సమయంలో ఓ వ్యక్తి అతడిని అనుసరించి వాహనంలో ఉన్న డబ్బును దొంగిలించాడు. రామకృష్ణ పోలీసులకు ఫిర్యాదు చేయగా, వారు సీసీ కెమెరా ఫుటేజ్‌ను పరిశీలించి నిందితుడు శ్రీనివాసపురం వీధిలోకి వెళ్లినట్లు గుర్తించారు. ముందు ఒక అనుమానితుడిని అదుపులోకి తీసుకుని విచారించి.. ఆ తర్వాత నిందితుడు అతను కాదని నిర్ధారించుకుని వదిలేశారు. కేసు విచారణలో ఉన్నారు పోలీసులు. శుక్రవారం (జూన్ 6, 2025) ఉదయం శ్రీనివాసపురం ప్రాంతంలో పంచాయతీ చెత్త సేకరణ బండి వెళ్లింది. చెత్త పోస్తున్న రాయదుర్గం సురేష్ అనే వ్యక్తి పాలిథిన్ కవర్‌లో కరెన్సీ నోట్ల కట్టలు ఉండటం గుర్తించాడు. తీసుకుని ఓపెన్ చేసి చూడగా.. రూ. 86 వేల నగదు, బ్యాంక్ పాస్‌బుక్, పాన్‌కార్డు ఉన్నాయి. సురేష్ వెంటనే ఆ నగదును, పాస్‌బుక్, పాన్‌కార్డును స్థానిక ఎస్సై హనీఫ్‌కు అప్పగించాడు. ఎస్సై హనీఫ్ సురేష్ నిజాయితీని ప్రశంసించి రూ. 1000 బహుమతి ఇచ్చారు. పాస్‌బుక్ ఆధారంగా డబ్బు రామకృష్ణదేనని నిర్ధారించి అతనికి అప్పగించారు. సురేష్ మంచి మనసు, నిజాయితీని అందరూ ప్రశంసిస్తున్నారు. చోరీకి గురైన నగదు తిరిగి తనకు చేరడంతో ఆ రైతు ఊపిరి పిల్చుకున్నాడు.

# ‘తల్లికి వందనం’ అమలు వేళ ప్రభుత్వం అనూహ్య నిర్ణయం, ఇక ఇలా..!



అమరావతి : ఏపీ ప్రభుత్వం మరో ప్రధాన పథకం అమలు పైన కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల సమయం లో హామీ ఇచ్చిన విధంగా తల్లికి వందనం పైన తుది కసరత్తు జరుగుతోంది. ఈ నెల 12న వేసవి సెలవుల తరువాత బడులు తిరిగి ప్రారంభం కానున్నాయి. ఈ సమయంలోనే తల్లికి వందనం అమలు చేస్తామని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. అయితే, అమలు తేదీ పైన స్పష్టత ఇంకా ఇవ్వలేదు. కాగా, తాజాగా పార్టీ ముఖ్య నేతలతో సీఎం చంద్రబాబు టెలి కాన్ఫిరెన్స్ సమయంలో తల్లికి వందనం అమలు తేదీ పైన కీలక ప్రకటన చేసారు. అయితే, తుది మార్గదర్శకాల పైన సస్పెన్స్ కొనసాగుతోంది.

ముహూర్తం ఖరారు : ఏపీ ప్రభుత్వం మరో ముఖ్య పథకం అమలుకు సిద్దమైంది. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా తల్లికి వందనం పథకం అమలు సమయం సమీపించింది. 2025–26 వార్షిక బడ్జెట్ లో ఈ పథకం కోసం నిధులు కేటాయించారు. హామీ ఇచ్చిన విధంగా ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికీ రూ 15 వేలు చొప్పున ఇస్తామని తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. అదే సమయంలో ఈ పథకం అమలుకు సంబంధించి మార్గదర్శకాలు ఇప్పుడు లబ్దిదారుల ఎంపికలో కీలకం కానున్నాయి. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభంలోగానే తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేస్తామని ప్రభుత్వం ఇప్పటి కే పలు మార్లు స్పష్టం చేసింది. కాగా, తాజాగా పార్టీ నేతలతో టెలి కాన్ఫిరెన్స్ సమయంలో చంద్రబాబు ఈ నెల 12 లేదా 14వ తేదీన ఈ పథకం అమలు చేస్తామని స్పష్టం చేసారు.

ఒకే విడతలో : ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువు తీరి ఈ నెల 12వ తేదీకి ఏడాది పూర్తి అవుతుంది. అదే రోజున పాఠశాలలు తిరిగి ప్రారంభం కానుండటంతో నిధుల విడుదల అదే రోజు పూర్తి చేయాలనే తాజా ప్రతిపాదన పైన చర్చ జరుగుతోంది. సాధ్యం కాకుంటే 14న విడుదల చేయాలని భావిస్తున్నారు. అయితే, ఆర్ధిక సమస్యల కారణంగా రెండు విడతల్లో పథకం అమలు చేయాలనే ప్రతిపాదన కొద్ది రోజుల క్రితం ఆర్ధిక శాఖ అధికారుల నుంచి వచ్చింది. శ్రీకాకుళం జిల్లాలో మత్స్యకార భరోసా విడు దల సమయంలో తల్లికి వందనం పై చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేసారు. ఈ పథకం విద్యా సంవత్సరం ప్రారంభం లోగా ఇస్తామని చెబుతూనే... ఒక ఇన్ స్టాల్ మెంటా లేక ఎలా ఇవ్వాలనేది ఆలోచన చేస్తున్నామని వెల్లడించారు. దీంతో, ఒకే విడతలో రూ 15 వేలు చెల్లిస్తారా.. రెండు విడతలుగా రూ 7500 చొప్పున చెల్లించే ఆలోచన చేస్తున్నారా అనే చర్చ మొదలైంది. అయితే, ఒకే విడతలో ఇవ్వటం మంచిదనే అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

మార్గదర్శకాలు : ఇప్పటికే ఈ పథకం అమలుకు సంబంధించిన లబ్దిదారుల సంఖ్య... కావాల్సిన నిధుల పైన ఒక అంచనాకు వచ్చారు. ఇదే నెలలో అన్నదాత సుఖీభవ తొలి విడత నిధులను విడుదల చేయాల్సి 2025–26 బడ్జెట్‌లో రూ. 9407 కోట్లు ఈ పథకానికి కేటాయింపులు చేసారు. ప్రాధమికంగా ఈ పథకానికి 69.16 లక్షల మంది అర్హులుగా విద్యాశాఖ తేల్చినట్లు సమాచారం. ఇదే సమయం లో విద్యార్థులకు 75 శాతం హాజరు నిబంధన కొనసాగనుంది. ఆదాయ పన్ను చెల్లింపు దారులు..తెల్ లరేషన్ కార్డు లేనివారిని, 300 యూనిట్ల విద్యుత్ వినియోగించేవారిని, కారు కలిగి ఉన్న వారిని, అర్బన్ ప్రాంతంలో 1000 చదరపు అడుగులు కలిగి ఉన్నవారికి పథకం అందటం లేదు. ఇక, ఇప్పుడు కొత్త నిబంధనలను అధికారికంగా ఖరారు చేయాల్సి ఉంది. విద్యుత్ వినియో గం, కారు ఉండటం వంటి నిబంధనలను గతంలో వ్యతిరేకించిన కూటమి నేతలు ఇప్పుడు మినహాయింపు ఇస్తారా.. లేక, కొనసాగిస్తారా అనేది ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

# ఈత..కడుపుకోత..! గత 20 రోజుల్లో 17 మంది మృతి



అమరావతి : ఈత సరదా చిన్నారుల ఉసురు తీస్తోంది. అడుతూపాడుతూ వేసవిలో సరదాగా గడిపేందుకు చిన్నారులు ఉత్సాహంగా చెరువులు, కుంటల్లో దిగి మృత్యువాత పడుతున్నారు. బంగారు భవిష్యత్ నీటిపాలు చేస్తున్న ఈ ఘటనలు వారి కుటుంబాలలో అంతులేని విషాదాన్ని నింపుతున్నాయి. గత 20రోజుల్లో జరిగిన మూడు ప్రమాదాలు కలచివేస్తున్నారు. వేర్వేరు ఘటనల్లో 17 మంది చనిపోవడంతో ఆయా గ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. నిన్నటికి నిన్న గోదావరిలో ఈతకు వెళ్లి గల్లంతైన ఆరుగురు జల సమాధి అయ్యారు. ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది, పోలీసులు నిర్విరామంగా శ్రమించి వారి మృతదేహాలను వెలికి తీశారు. సరదా కోసం వెళ్లి విగతజీవులుగా మారిన వారిని చూసి, మృతుల కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు. పెళ్లి ఇంట్లో ఊహించని విషాదం జరగడంతో%ా% రెండు గ్రామాల్లో రోదనలు మిన్నంటాయి. ఈ విషాద సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జరిగింది. అంబటిపల్లి గ్రామంలోని ఒక ఇంట్లో రెండు రోజుల క్రితం పెళ్లి వేడుక జరిగింది. ఆ వేడుక కోసం వచ్చిన బంధువుల పిల్లలు మేడిగడ్డ బ్యారేజ్ చూడ్డానికి వెళ్లారు. సరదాగా కాసేపు ఈత కొడదామంటూ అందులోకి దిగారు%ా% ఇక గోదావరి లోతు గుర్తించని చిన్నారులు అందులో మునిగిపోయారు. అలా ఒకరి వెంట మరొకరు మొత్తం ఆరుగురు గల్లంతయ్యారు. ఇక కొన్ని గంటలపాటు శ్రమించిన ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది వాళ్ల మృతదేహాలను వెలికితీసింది. ఏపీలోని అల్లూరి జిల్లాలోనూ ఇలాంటి దారుణమే చోటుచేసుకుంది. అరకులోయ ఏజెన్సీలోని చెరువులో ఈతకు వెళ్లి ముగ్గురు బాలురు మృతిచెందారు. సరదాగా స్నేహితులతో గడిపేందుకు వెళ్లి మృత్యువాత పడ్డారు. దీంతో కుటుంబ సభ్యుల రోధన వర్ణణాతీతం. మొన్నామధ్య కోనసీమ జిల్లా ముమ్మిడివరంలోనూ పెను విషాదం జరిగింది. గోదావరిలో ఈతకు వెళ్లి ఎనిమిది మంది చనిపోయింది. వాళ్లు కూడా ఓ ఫంక్షన్‌కి వెళ్లి అట్నుంచి సరాదాగా ఫ్రెండ్స్‌తో ఈతకు వెళ్లారు. నీళ్లలోకి దిగి ఆడుకుండా లోతు గుర్తించలేకపోయారు. ఒకరిని, మరొకరు కాపాడే ప్రయత్నంలో ఎనిమిది మంది చనిపోయారు. ఈ వరుస ప్రమాదాలు ప్రభుత్వాలను ప్రశ్నించేలా చేస్తున్నాయి. ప్రమాదం జరిగితే హడావుడి చేసే రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం తర్వాత ఎందుకు పట్టించుకోవట్లేదన్న విమర్శలు వెల్లివెత్తున్నాయి. బోర్డులను ప్రదర్శించడం, తగిన హెచ్చరికలు జారీచేయడంలాంటి లేకపోవడం ఆగ్రహం తెప్పిస్తోంది. కనీసం వేసవిలోనైనా కొంతమేర ముందుస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటే కొంతవరకు చిన్నారులను కాపాడుకునేందుకు అవకాశం ఉంటుందని బాధిత తల్లిదండ్రులు వాపోతున్నారు.

# కదులుతున్న ట్రైన్ నుంచి పడిపోయిన 10 మంది ప్రయాణికులు.. ఆ తర్వాత ఏం జరిగిందంటే?



ముంబై : మహారాష్ట్రలోని ముంబ్రాలో సోమవారం (జూన్ 9) దారుణం చోటు చేసుకుంది. కదులుతున్న లోకల్ రైలులో నుంచి 10 మందికి పైగా ప్రయాణికులు అమాంతం కింద పడిపోయారు. ఈ ఘటనలో ఐదుగురు అక్కడికక్కడే మరణించారు. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. థానే జిల్లాలోని ముంబ్రా – దివా స్టేషన్ల మధ్య ఈ సంఘటన జరిగింది. వీరు ప్రయాణిస్తున్న రైలులో రద్దీ కారణంగా ఈ ప్రమాదం జరిగింది. పరిమితికిమించి ప్రయాణికులు రైలు ఎక్కడం వల్ల లోపల చోటులేకుండా ఫుట్‌బోర్డుపై అధిక మంది వేలాడుతూ ప్రయాణించారు. ఉదయం 10 గంటల ప్రాంతంలో రెండు రైళ్లు వ్యతిరేక దిశల్లో ఒకదానికొకటి దాటుతుండగా.. పుడ్‌బోర్డుపై వేలాడుతున్న పది మంది పట్టుతప్పి కింద పడిపోయినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. రైలు ముంబ్రా స్టేషన్ గుండా వెళుతుండగా ఈ సంఘటన చోటు చేసుకుంది. క్రాసింగ్ సమయంలో పైకి క్రిందికి వెళ్ళే రెండు రైళ్ల ఫుట్‌బోర్డులపై నిలబడి ఉన్న ప్రయాణికులు ఢీకొనడం ప్రమాదానికి కారణంగా తెలుస్తుంది. వ్యతిరేక దిశల్లో వెళ్లే రైళ్లలో ఫుట్ బోర్డు అంచున నిలబడిన ప్రయాణించే ప్రయాణికులు ఢీకొని బ్యాలెన్స్ కోల్పోయారని సెంట్రల్ రైల్వే సీపీఆర్ఓ స్వప్నిల్ ధన్‌రాజ్ నీలా తెలిపారు. ఈ ఘటనలో గాయపడిన వారిని థానే సివిల్ హాస్పిటల్, కళ్యాణ్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించారు. క్షతగాత్రుల్లో కొంతమంది ప్రయాణికుల పరిస్థితి విషమంగా ఉన్నట్లు రైల్వేశాఖ తెలిపింది. రైల్వే యంత్రాంగం ప్రమాదంపై దర్యాప్తు ప్రారంభించింది. ఈ ప్రమాదం కారణంగా పలు సెంట్రల్ రైల్వే స్థానిక రైలు సర్వీసులు రద్దయ్యాయి. ముంబ్రా–దివా విభాగంలో కార్యకలాపాలు కొంతకాలంగా నెమ్మదిగా ఉండటం వల్ల ప్రయాణికులకు అసౌకర్యానికి గురవుతున్నారు. త్వరలోనే సేవలను పునరుద్ధరించడానికి రైల్వేలు చర్యలు చేపట్టింది. కాగా ప్రతిరోజూ 80 లక్షల మంది ప్రయాణికులు ముంబై లోకల్ రైళ్లలో ప్రయాణిస్తుంటారు.

# ఏపీలోని 25 జిల్లాల్లో ఆ పని చేయడమే మా లక్ష్యం - ఎంపీ కేశినేని చిన్ని



అమరావతి : రాష్ట్ర వ్యాప్తంగా క్రికెట్‌కు మరింత బలాన్నిచ్చే దిశగా.. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) కృషి చేస్తోందని అధ్యక్షుడు, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. ఈ మేరకు విజయవాడలో నిర్వహించిన ఏసీఏ 72వ వార్షిక సర్వసభ్య సమావేశం అనంతరం ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో రాష్ట్రంలోని 25 జిల్లాల్లో ఆధునిక క్రికెట్ మైదానాల నిర్మాణం లక్ష్యంగా ప్రణాళిక రూపొందించామని తెలిపారు. రానున్న రెండేళ్లలో ప్రతి జిల్లాలో ఏసీఏకి సొంత మైదానం ఉండేలా చర్యలు చేపట్టామని వెల్లడించారు. అంతే కాకుండా ప్రతిభావంతులైన యువ క్రికెటర్లను గుర్తించేందుకు ఆంధ్రప్రదేశ్ లీగ్ (ఏపీఎల్) నిర్వహించనున్నట్టు కేశినేని చిన్ని చెప్పారు. విశాఖపట్నం స్టేడియాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు తగినట్టుగా మరింత అభివృద్ధి చేసి.. ఇంకా ఎక్కువ మ్యాచ్‌ల నిర్వహణకు అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. మరిన్ని ఫ్రాంఛైజీలను ఆకర్షించేందుకు మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తామని వివరించారు. అన్ని జిల్లా క్రికెట్ సంఘాలు ఏడాదికి కనీసం 200 రోజుల పాటు మ్యాచ్‌లు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించామని స్పష్టం చేశారు.

క్రీడా నగరంలో అంతర్జాతీయ స్టేడియం..

మరోవైపు రాష్ట్ర రాజధాని పరిధిలో క్రీడా నగరాన్ని నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని ఆయన చెప్పుకొచ్చారు. వాటిలో అంతర్జాతీయ స్థాయి క్రికెట్ స్టేడియం కూడా ఉండబోతుందని తెలిపారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి లోకేశ్, ఏసీఏ కార్యదర్శి సానా సతీష్ సహాయంతో ఐసీసీ ఛైర్మన్ జై షా, బీసీసీఐతో ప్రాథమిక చర్చలు జరిగినట్టు పేర్కొన్నారు.

మహిళా ప్రపంచకప్ వేదిక..

అలానే ఏసీఏ కార్యదర్శి సానా సతీష్ మాట్లాడుతూ.. తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మహిళా వన్డే వరల్డ్ కప్ క్రికెట్ పోటీలకు వేదిక కావడం గర్వకారణమన్నారు. సెప్టెంబర్, అక్టోబర్‌లో విశాఖపట్నంలో ఈ మ్యాచ్‌లు జరగనున్నట్లు చెప్పారు. ఇది రాష్ట్ర క్రీడాభివృద్ధికి ఎంతో ప్రోత్సాహకరమని అభిప్రాయపడ్డారు. జిల్లా క్రికెట్ సంఘాలకు సంవత్సరానికి ఇచ్చే నిధులను రూ.20 లక్షల నుంచి రూ.40 లక్షలకు పెంచామని సతీష్ తెలిపారు. కాగా అనుబంధ క్రికెట్ క్లబ్‌లు స్వయంగా ప్రాంతీయ పోటీలు నిర్వహించాలి అనే ప్రతిపాదనను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏసీఏ ఉపాధ్యక్షుడు పి. వెంకట రమా ప్రశాంత్ సహా పలువురు మహిళా ప్రతినిధి ఎన్. గీత, మాజీ క్రికెటర్ ఎంఎస్‌కే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# Israeli Forces Intercept Greta Thunberg's Gaza-Bound Aid Boat, Diverts It



The Israeli forces have intercepted the humanitarian ship carrying climate activist and French Member of the European Parliament (MEP) Rima Hassan in the early hours of Monday.Hassan, in a series of posts on X, has claimed that the crew of the Freedom Flotilla was arrested by the Israeli army in international waters around 2 am.Israeli Forces Intercept Greta Thunberg s Gaza-Bound Aid Boat Diverts It In a photo shared by the activist, the Member of European Parliament (MEP) and others are seen sitting in life jackets with their hands up.

Freedom Flotilla Coalition

The Freedom Flotilla Coalition, the group behind the campaign, has announced via Telegram that contact had been lost with the vessel Madleen, and the Israeli army has boarded the vessel, according to a report in AFP.It has stated that the vessel Madleen was carrying a symbolic quantity of aid, including rice and baby formula.On the other hand, the Israeli Foreign Ministry has referred to the Madleen vessel as a "selfie yacht of the celebrities", which is safely making its way to the shores of Israel.

Israel's Reaction

"The "selfie yacht" of the "celebrities" is safely making its way to the shores of Israel. The passengers are expected to return to their home countries. While Greta and others attempted to stage a media provocation whose sole purpose was to gain publicity - and which included less than a single truckload of aid - more than 1,200 aid trucks have entered Gaza from Israel within the past two weeks, and in addition, the Gaza Humanitarian Foundation has distributed close to 11 million meals directly to civilians in Gaza," the Ministry stated in a post on X."There are ways to deliver aid to the Gaza Strip - they do not involve Instagram selfies. The tiny amount of aid that was on the yacht and not consumed by the "celebrities" will be transferred to Gaza through real humanitarian channels," it added.Earlier, Israeli Defence Minister Israel Katz warned that it would take all necessary measures to prevent Madleen from reaching Gaza and ordered the Israeli military to stop the ship to prevent weapons from reaching Hamas militants in Gaza.Calling Tel Aviv's decision to halt the ship illegal, the FFC said that the minister's remarks was as an example of Israel threatening the unlawful use of force against civilians and "attempting to justify that violence with smears".

# Affair With Raj, But Married To Raja: Sonam Raghuvanshi Allegedly Plotted Husband's Murder With Lover

The investigation into the murder of an Indore man during his honeymoon in Meghalaya has taken a chilling turn, with police confirming that his wife plotted the killing with the help of hired contract killers, officials said on Monday.The woman, identified as 24-year-old Sonam, surrendered at a police station in Ghazipur, Uttar Pradesh, days after her husband, Raja Raghuvanshi, was found dead in a gorge, according to Meghalaya Police.India Today reported that Sonam was allegedly in a relationship with another man, Raj Kushwaha, and conspired to kill her husband. She reportedly hired contract killers from Madhya Pradesh to carry out the murder during what was supposed to be their honeymoon in the scenic Sohra region of Meghalaya.

Was Sonam in contact with Raj in Meghalaya?

As per a report by Live Hindustan, Sonam was in touch with a few people after reaching Meghalaya and was constantly sharing her live location with them. The couple were married on May 11 and started their honeymoon journey for Meghalaya on May 21. Raja's body was found on June 2. The couple then went missing on May 23. A local tourist guide told police that the newlyweds were last seen in the company of three other men.As per Meghalaya Police, the assailants are contract killers hailing from Madhya Pradesh. The cops also suspect that Sonam might have been present with the killers at the time of Raja's murder, since her jacket was found at the crime scene.

Father junks reports of Sonam's affair

Speaking to media, Sonam's father, Devi Singh, categorically denied her affair with anyone. While he acknowledged that a person name Raj does work with him, but he's not connected to Sonam in any way. Singh also trashed the reports of Sonam being forced into a marriage with Raja. He said, the couple had consented for the



wedding.Devi Singh, also dismissed the allegations against his daughter and instead accused Meghalaya Police of fabricating the case. He also said he intended to seek a CBI inquiry by appealing to both the Madhya Pradesh Chief Minister and Union Home Minister."My daughter is innocent. They got married with the consent of both families. The state (Meghalaya) government has been lying from the beginning. We were thinking of meeting Madhya Pradesh CM and then Union HM Amit Shah to request a CBI inquiry. Meghalaya Police is making up stories. Let the CBI inquiry begin, all officers at the police station (in Meghalaya) will be behind bars," Devi Singh told reporters.

How probe unfolded

A major lead emerged when Sonam, who had been missing, contacted her family from Ghazipur. Her relatives then informed the Indore Police, who coordinated with their counterparts in Uttar Pradesh to locate and apprehend her.She was taken into custody within hours. A police team from Indore is currently en route to bring her back."Sonam Raghuvanshi has voluntarily surrendered at the Nandganj Police Station in Ghazipur district, Uttar Pradesh, and is currently in the safe custody of the Uttar Pradesh Police. Necessary legal protocols are being followed for her transit," Meghalaya Police said in an official statement.Meghalaya Director General of Police Idashisha Nongrang confirmed that Sonam was allegedly involved in plotting her husband's murder and had engaged contract killers to execute the plan. Three of the suspected attackers from Madhya Pradesh have been arrested so far, while a fourth remains at large.A local tourist guide had previously told police that the couple was last seen with three unidentified men on the day they vanished - a detail that proved crucial in steering the investigation towards foul play.Meghalaya Chief Minister Conrad Sangma praised the rapid progress in the case on social media."Within 7 days, a major breakthrough has been achieved by the Meghalaya Police in the Raja murder case. Three assailants from Madhya Pradesh have been arrested, the female has surrendered, and the operation is still on to catch one more assailant. Well done Meghalaya Police," Sangma posted.

# FIR On Virat Kohli Over Stampede?

It is already known that Royal Challengers Bengaluru franchise is currently in hot water after the tragic stampede that happened outside the Chinnaswamy Stadium, which claimed the lives of 11 individuals.The Karnataka government and chief minister Siddharth Ramaiah has instructed the police department to take strict action against everyone involved. And now we are hearing that an affair complaint could soon be filed against Kohli in connection with this case.Following the tragic stampede outside Bengaluru's M. Chinna swamy Stadium on June 4, 2025, which resulted in 11 deaths and numerous injuries during the Royal Challengers Bengaluru (RCB) IPL victory celebration, social activist H.M. Venkatesh filed a complaint at




Cubbon Park Police Station, urging that Virat Kohli be named the main accused in the case.Following the tragic stampede that occurred outside the M. Chinnaswamy Stadium in Bengaluru on June 4, 2025, a social activist has filed a complaint seeking an FIR against cricketer Virat Kohli.The stampede took place during the celebration of Royal Challengers Bengaluru's (RCB) IPL victory and led to the death of 11 people and left many others injured.H.M. Venkatesh, a known social activist, approached the Cubbon Park Police Station and demanded that Virat Kohli be named the main accused in the case. In his complaint, he alleged that the event was poorly managed and overcrowded, and that Kohli, as a key face of the celebration and RCB brand, should be held accountable for not ensuring safety measures.He blamed the organizers for negligence, claiming that proper crowd control and planning were missing despite the expected large turnout.

# Hate comment on Amaravati? Nara Lokesh Responds



This is already known that the government of Andhra Pradesh has taken the Amaravati capital project, very seriously and getting the construction and development activities done very quickly.While we have this on one side, rather unparliamentary happened with regard to the capital, and this has something to do with a Sakshi media report.A prime time show of Sakshi had this one disgusting, comment from a journalist where he said Amaravati loaded with sex workers these days. This severely triggered IT Minister Nara Lokesh, and he hit back at the Sakshi media and YS Jagan himself.Amaravati is truly the capital of the gods! Amaravati of the mothers who sacrificed their lands. While the hypocritical conspiracy of the three capitals is raging in the depths, the holy land of the peaceful idols who chanted Jai Amaravati is our capital.Amaravati is the capital where the gods and goddesses of all religions have gathered, who chased away the demon Jagan. What does the wicked man who chased away his own mother and his own sister know about the sacrifices and greatness of women?Our Chief Minister Chandrababu Naidu has repeatedly warned that if they come near women, misbehave with girls, or commit atrocities, that will be their last day. We are teaching them to respect women from the student stage.We are punishing those who speak in a way that damages women's self-confidence according to the law. We will not forgive Jagan Reddy's gang for insulting the mothers who gave birth to them and the women who have walked with us all their lives to spread poison on Amaravati, Lokesh tweeted.

# Green Cards: Big Refunds, Long Waits!




All these days, the United States government used to provide transparent service with regard to green card approval and issuance. But that is not even remotely the case now as the process has been largely elongated and things are not looking very good these days.A new and dangerous trend is growing among people on H-1B and OPT visas in the U.S., and it is putting their Green Card chances at risk. Some unlicensed tax preparers are offering bigger refunds by using fake or inflated foreign expenses. These may include home repairs in India, family medical bills, foreign donations, tuition, or fake rental losses. Some even use made-up income forms to increase the refund amount.This may seem helpful at first, but it can cause serious problems later. One real case involved a consultant whose Green Card was denied because they claimed over $25,000 in false deductions, even though they paid taxes properly.USCIS is now checking tax returns carefully during Green Card processing, H-1B extensions, OPT to H-1B changes, and visa interviews abroad. They work closely with the IRS and check full financial records.Even if the mistake is not intentional, it can lead to visa denial, cancellation, fraud charges, and even long-term bans. Always use a licensed CPA or tax expert.

# Coming Soon To AP: NVIDIA AI Training Regime!



It is already known that the government of Andhra Pradesh is taking very proactive measures when it comes to the propagation of the artificial intelligence penetration in the state.In this context, the latest communication from chief minister, Chandrababu Naidu confirms that the government of Andhra Pradesh has finalised a deal with NVIDIA for the setting up of an AI enchanting plant.The chief minister communicated that the upcoming AI training plan will help as many as 10,000 students to get agree upon this stream of the industry which would potentially help in their careers.Andhra Pradesh is welcoming bold initiatives to lead India's AI revolution. Under the leadership of Hon'ble IT Minister Lokesh Garu, we have entered into an MoU with @nvidia to build a strong and inclusive AI ecosystem in the state.With support from NVIDIA for curriculum and training, 10,000 engineering students will receive skill training over the next two years, while 500 AI startups from AP will gain access to its Inception Program for global exposure and key resources.Further, plans are underway to establish India's first AI University in collaboration with NVIDIA for shaping the infrastructure and research capabilities. From education and skilling to research and innovation, this initiative is laying the foundation for a Swarna Andhra Pradesh, the communication from the chief minister read.

# Meet the Telugu lady behind India's historic bridge?



It is already known that Prime Minister Narendra Modi launched Chenab Bridge in Jammu and Kashmir yesterday, and this holds a significant part in the Indian architectural history. The special thing about this bridge that was launched yesterday is that it is the highest railway bridge anywhere in the world.Another interesting point about this bridge is that it was designed and engineer by another than a Telugu architect named Madhavi.In this context, Andhra Pradesh chief Minister Chandrababu Naidu extended his deepest congratulations to the talented female architect as he tweeted"I extend my heartfelt salute to Professor G. Madhavi Latha Garu, a key contributor to the creation of the world's highest railway bridge over the Chenab River, which was inaugurated by Hon'ble Prime Minister Narendra Modi Ji on June 6. Hailing from a small village in Andhra Pradesh, she has become a symbol of dedication, determination, and excellence in the field of engineering."Her incredible journey, marked by 17 years of tireless effort and personal sacrifices, played a crucial role in bringing this historic project to life. The Chenab Bridge is not just an engineering marvel, but also a testament to the strength and capability of Indian talent.Professor Madhavi Latha's contribution stands as a proud moment for the country and a source of inspiration for young minds, especially women aspiring to make a mark in science and engineering. Her story proves that passion and perseverance can achieve the impossible.This really is a proud moment for the Telugu community globally to to see one of their proud exponents make the nation stand in the global map.

# What Now! Musk Supports Trump Again, But...



It is an established fact that billionaire Elon Musk had a significant role to play in the electoral campaign of Donald Trump in the recent American election. This was acknowledged by Trump himself as Elon was promoted as an integral member of the administration .However, there has been a fallout between the two of them after Trump removed the EV mandate that would necessitate 50% of electric vehicles on the road by 2030. This an eon who felt this would determine the prospect of his Tesla company.In this context, there has been a major followed between the two of them as Elon, even made a few cryptic social media posts against Trump and even called for his impeachment.However, the two of them appear to have found common ground again, and this has something to do with the recent protests that happened at the Los Angeles venue in the United States.Earlier Trump tweeted "A once great American City, Los Angeles, has been invaded and occupied by Illegal Aliens and Criminals. Now violent, insurrectionist mobs are swarming and attacking our Federal Agents to try and stop our deportation operations - But these lawless riots only strengthen our resolve.I am directing Secretary of Homeland Security Kristi Noem, Secretary of Defense Pete Hegseth, and Attorney General Pam Bondi, in coordination with all other relevant Departments and Agencies, to take all such action necessary to liberate Los Angeles from the Migrant Invasion, and put an end to these Migrant riots. Order will be restored, the Illegals will be expelled, and Los Angeles will be set free."This was fully acknowledged by Elon as he supported this statement from Trump directly. This might just be a small acknowledgement, considering all that has been happening, but nevertheless, it is some sort of understanding, it must be said.










## మళ్లీ ఫామ్‌లోకి వచ్చిన పృథ్వీ షా.. బ్యాట్‌తో విధ్వంసం



టీమిండియా నుంచి చాలా కాలంగా దూరంగా ఉన్న పృథ్వీ షా టీ20 ముంబై లీగ్‌లో తన బ్యాటింగ్ తో విధ్వంసం సృష్టించాడు. నార్తర్న్ ముంబై పాంథర్స్ తరపున ఆడుతూ ప్రత్యర్థి జట్టు ట్రయంఫ్ నైట్స్ బౌలింగ్ అటాక్‌ను పూర్తిగా ధ్వంసం చేశాడు. 220 స్ట్రైక్ రేట్‌తో ఆడుతూ కేవలం 34 బంతుల్లో 75 పరుగుల మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. పృథ్వీ షా కేవలం 23 బంతుల్లో తన అర్ధ సెంచరీని పూర్తి చేశాడు. అయితే నార్తర్న్ ముంబై కెప్టెన్ తన ఇన్నింగ్స్‌ను నెమ్మదిగా ప్రారంభించాడు. మొదటి 10 బంతుల్లో పృథ్వీ షా కేవలం 14 పరుగులు మాత్రమే చేశాడు. అయితే ఆ తర్వాత పృథ్వీ షా తన గేర్ మార్చి తదుపరి 13 బంతుల్లో 36 పరుగులు చేసి అర్ధ సెంచరీ సాధించాడు.

**తిరిగి ఫామ్‌లోకి వచ్చిన పృథ్వీ షా**

క్రికెట్‌లో గత కొంతకాలంగా నిరాశపరుస్తున్న పృథ్వీ షా తన బ్యాటింగ్‌తో అదరగొట్టాడు. టీ20 ముంబై లీగ్‌లో ట్రయంఫ్ నైట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో పృథ్వీ షా ఊచకోత కోశాడు. పృథ్వీ షా కేవలం 34 బంతుల్లో 75 పరుగుల మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. తన ఈ ఇన్నింగ్స్‌లో పృథ్వీ షా 12 ఫోర్లు, మూడు సిక్సులు బాదాడు. 220 స్ట్రైక్ రేట్‌తో పృథ్వీ షా ప్రత్యర్థి జట్టు బౌలింగ్ అటాక్‌ను చిన్నాభిన్నం చేశాడు. పృథ్వీ షా అర్జున్ జైస్వాల్‌తో కలిసి రెండో వికెట్‌కు అర్ధ సెంచరీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఆ తర్వాత పృథ్వీ షా.. హర్షల్ జాదవ్ తో కలిసి వేగంగా 30 పరుగులు జోడించాడు.

**తొలి 10 బంతుల్లో కేవలం 14 పరుగులే..**

పృథ్వీ షా మొదట్లో క్రీజులో నిలదొక్కుకోవడాని చాలా సమయం తీసుకున్నాడు. పృథ్వీ షా మొదట్లో చాలా నెమ్మదిగా ఆడుతున్నట్లు కనిపించాడు. 10 బంతులు ఆడిన తర్వాత పృథ్వీ షా ఖాతాలో కేవలం 14 పరుగులు మాత్రమే ఉన్నాయి. అయితే ఆ తర్వాత పృథ్వీ షా బ్యాట్ వేగం పుంజుకుంది. ఫోర్లు, సిక్సర్ల వర్షం కురిపించాడు. ఇన్నింగ్స్ ఐదో ఓవర్లో మినాద్ మంజ్రేకర్ బౌలింగ్‌లో 6 బంతుల్లోనే 26 పరుగులు చేశాడు. ఓవర్లోని మొదటి రెండు బంతుల్లో పృథ్వీ షా 2 ఫోర్లు కొట్టాడు. ఆ తర్వాత తదుపరి బంతిని పృథ్వీ షా ప్రేక్షకుల్లోకి పంపాడు. ఓవర్లోని తదుపరి 3 బంతుల్లో పృథ్వీ వరుసగా 3 ఫోర్లు కొట్టాడు. ఈ విధం మినాద్ ఓవర్లో మొత్తం 26 పరుగులు రాబట్టాడు.

## ఆర్‌సీబీ బ్యాటర్ విధ్వంసం.. ఒకే ఓవర్‌లో ఐదు సిక్స్‌లు

వెస్టిండీస్ ఆల్‌రౌండర్లు రొమారియో షెఫెర్డ్, జాసన్ హోల్డర్ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగారు. ఇంగ్లండ్‌తో ఆదివారం జరిగిన రెండో టీ20లో ఒకే ఓవర్‌లో ఐదు సిక్స్‌లు బాదారు. ఈ ఇద్దరి విధ్వంసానికి ఇంగ్లండ్ స్పిన్నర్ ఆదిల్ రషీద్.. ఒకే ఓవర్‌లో 31 పరుగులు సమర్పించుకున్నాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ కాగా.. రొమారియో షెపర్డ్ హిట్టింగ్‌కు ఆర్‌సీబీ ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు.ఐపీఎల్ 2025 సీజన్‌లో ఆర్‌సీబీకి ఆడిన రొమారియో షెపర్డ్ విధ్వంసకర బ్యాటింగ్‌తో ఆ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రొమారియో షెపర్డ్ 14 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించి సంచలన విజయాన్నందించాడు. అదే జోరును ఇంగ్లండ్ గడ్డపై కొనసాగిస్తున్నాడు. ఆదిల్ రషీద్ వేసిన 19వ ఓవర్‌లో తొలి మూడు బంతుల్లో జాసన్ హోల్డర్ హ్యాట్రిక్ సిక్స్‌లు బాదాడు. ఆ తర్వాత సింగిల్ తీసి రొమారియో షెపర్డ్‌కు స్ట్రైక్ ఇవ్వగా.. అతను చివరి రెండు బంతులను సిక్స్‌లుగా మలిచాడు.అయినా ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్‌కు ఓటమి తప్పలేదు. రొమారియో షెపర్డ్(11 బంతుల్లో 2 సిక్స్‌లతో 19), జాసన్ హోల్డర్(9 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 29 నాటౌట్) దూకుడైన బ్యాటింగ్‌తో ముందుగా బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 196 పరుగులు చేసింది. జాన్సన్ చార్లెస్(39 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 47), షై హోప్(38 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్స్‌లతో 49) టాప్ స్కోరర్లుగా నిలిచారు. రోవ్‌మన్ పోవెల్(15 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 34) పర్వాలేదనిపించాడు.ఇంగ్లండ్ బౌలర్లలో లూక్ వుడ్(2/25) రెండు వికెట్లు తీయగా.. బ్రైడన్ కార్స్, జాకోబ్ బెతెల్, ఆదిల్ రషీద్ తలో వికెట్ తీసారు.అనంతరం ఇంగ్లండ్ 18.3 ఓవర్లలో 6 వికెట్లకు 199 పరుగులు చేసి 4 వికెట్ల తేడాతో గెలుపొందింది. జోస్ బట్లర్(36 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 47) టాప్ స్కోరర్‌గా నిలవగా.. బెన్ డక్కెట్(18 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 30), హ్యారీ బ్రూక్(20 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 34), టామ్ బాంటన్(11 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 30 నాటౌట్) రాణించారు. వెస్టిండీస్ బౌలర్లలో అకీల్ హొసేన్, జాసన్ హోల్డర్, రొమారియో షెపర్డ్, రోస్టన్ ఛేజ్ తలో వికెట్ తీయగా.. అల్జారీ జోసెఫ్(2/45) రెండు వికెట్లు పడగొట్టాడు. ఈ గెలుపుతో ఇంగ్లండ్ మూడు టీ20ల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0తో కైవసం చేసుకుంది. ఇప్పటికే మూడు వన్డేల సిరీస్‌ను ఇంగ్లండ్ 3-0తో కైవసం చేసుకుంది.

# హిట్టూ, ఫ్లాపు.. రెండింటినీ ఒకేలా తీసుకుంటా



టాలీవుడ్ బుట్టబొమ్మ పూజా హెగ్డే గత కొన్ని సినిమాలుగా ఫ్లాపుల్లోనే ఉంది. వరుస పెట్టి సినిమాలు చేస్తున్నప్పటికీ అమ్మడికి అదృష్టం మాత్రం కలిసి రావడం లేదు. ఒకప్పుడు టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగిన పూజా హెగ్డే నుంచి తెలుగులో సినిమా వచ్చి మూడేళ్లవుతుంది. తెలుగులో అమ్మడి జోరు తగ్గినా ప్రస్తుతం తమిళంలో వరుస సినిమాలు చేస్తుంది పూజా.రీసెంట్ గా రెట్రో సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన పూజా హెగ్డే ఆ సినిమాతో మరో ఫ్లాపుని తన ఖాతాలో వేసుకుంది. త్వరలోనే దళపతి విజయ్ తో కలిసి జన నాయగన్ సినిమాతో అభిమానుల్ని పలకరించడానికి రెడీ అవుతున్న పూజా రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో పాల్గొని భాక్సాఫీస్ ఫ్లాపుల గురించి, తన సినీ కెరీర్ గురించి కొన్ని ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది.రీసెంట్ టైమ్స్ లో తాను చేసిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన రిజల్ట్ ను ఇవ్వలేకపోయాయని, కొన్నేళ్లుగా తన కెరీర్లో సక్సెస్ కు మీనింగ్ మారిపోయిందని చెప్పింది. తాను ఇప్పుడున్న స్టేజ్ తనకెంతో ముఖ్యమైందని, తన రాబోయే సినిమాలు తానెలాంటి నటిననే విషయాన్ని ఆడియన్స్ కు మరోసారి ప్రూవ్ చేస్తుందని తాను గట్టిగా నమ్ముతున్నట్టు పూజా చెప్పింది.సినీ ఇండస్ట్రీలో ఎంతో మంది ఉన్నారని, అందరికీ ఛాన్సులు రావాలంటే ఎంతో కష్టపడాలని, ఎన్నో ఛాలెంజెస్, మరెన్నో అనుభవాలతో తాను ఇండస్ట్రీలో ఒక పొజిషన్ లో ఉన్నానని, కానీ కెరీర్ లో తాను సాధించాల్సింది ఇంకా ఉందని, సినిమాల్లోని పాత్రల్లో నటిస్తున్నప్పుడు నటులు అందులో జీవిస్తారని, ఒకవేళ అది హిట్ అవకపోయినా ఆశ్చర్యానికి గురవాల్సిన పన్లేదని పూజా చెప్పింది. సక్సెస్ ను యాక్సెప్ట్ చేసినప్పుడు ఫెయిల్యూర్ ను కూడా యాక్సెప్ట్ చేయాలని, దాన్ని అంగీకరించకపోతే ఆడియన్స్ ను కొత్తగా ఏమీ అందించలేమని చెప్పింది.ఒక్కోసారి ఎన్నో అంచనాలు పెట్టుకుని చేసిన సినిమాలు కూడా ఫ్లాపవుతాయని, అలా అని కష్టపడిన ప్రతీసారీ ఫ్లాపులే వస్తాయని చెప్పలేమని, లైఫ్ లో అప్ అండ్ డౌన్స్ ఉన్నట్టే సినీ కెరీర్లో కూడా హెచ్చుతగ్గులుంటాయని చెప్పింది పూజా. ప్రస్తుతం తన టార్గెట్ నటిగా తనను విమర్శించిన వారితో ప్రశంసలందుకోవడమేనని చెప్పింది. తన సినిమా హిట్టైనా, ఫ్లాపైనా తాను ఎప్పుడూ ఒకేలా ఉంటానని చెప్పిన పూజా ఇప్పుడు కథల ఎంపిక విషయంలో మరింత జాగ్రత్త పడి నటిగా కొత్తగా జర్నీని మొదలు పెట్టాలనుకుంటున్నట్టు పూజా చెప్పింది.

## మృణాల్ ఠాకూర్.. మోస్ట్ పాపులర్ బ్యూటీ ఆమెనే!



హీరోయిన్ మృణాల్ ఠాకూర్ గురించి అందరికీ తెలిసిందే. అందం, అభినయం సమపాళ్లలో ఉన్న అందాల ముద్దుగుమ్మ.. స్పెషల్ ఫ్యాన్ బేస్ ను సంపాదించుకుంది. అంతే కాదు ఎంచుకున్న పాత్రలతోనే గుర్తుండిపోయే హీరోయిన్స్ లిస్ట్ లో ఆమె పేరు కచ్చితంగా టాప్ లో ఉంటుందని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు.11 ఏళ్ల క్రితం సినీ ఇండస్ట్రీలోకి మరాఠీ మూవీ విట్టి దండుతో వచ్చిన మృణాల్.. 2018లో లవ్ సోనియా చిత్రంతో బాలీవుడ్ లో అడుగు పెట్టింది. అ తర్వాత తుఫాన్, ధమాక, జెర్సీ సినిమాల్లో అవకాశాలు ఆమె సొంతమయ్యాయి. అదే సమయంలో దుల్కర్ సల్మాన్ సీతారామంతో టాలీవుడ్ లోకి వచ్చేసింది.తెలుగు డెబ్యూ మూవీలో సీతగా అందరి మనసులు దోచేసింది. తన వింటేజ్ లుక్, మెస్మరైజింగ్ యాక్టింగ్ తో కట్టిపడేసింది. ఆ తర్వాత హాయ్ నాన్నతో మరో హిట్ ను సొంతం చేసుకున్న అమ్మడికి ఫ్యామిలీ స్టార్ తో మాత్రం నిరాశ ఎదురైంది. భారీ అంచనాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఆ మూవీ.. బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అయింది.స్టార్ హీరో ప్రభాస్ కల్కి 2898 ఏడీలో క్యామియో రోల్ పోషించిన మృణాల్.. తెలుగులో యువ నటుడు అడివి శేష్ తో కలిసి డెకాయిట్ లో నటిస్తోంది. రీసెంట్ గా గ్లింప్స్ రిలీజ్ అవ్వగా, సూపర్ రెస్పాన్స్ వచ్చింది. అటు బాలీవుడ్ లో సన్నాఫ్ సర్దార్ 2, పూజా మేరీ జాన్, హేజవానీ తో ఇష్క్ చిత్రాల్లో యాక్ట్ చేస్తోంది మృణాల్ ఠాకూర్.అయితే టాలీవుడ్, బాలీవుడ్ లో వరుస సినిమాలతో దూసుకుపోతున్న అమ్మడు.. ఇప్పుడు అరుదైన ఘనత సాధించింది. సోషల్ మీడియాలో మోస్ట్ పాపులర్ యాక్ట్రెస్ గా నిలిచింది మన సీత. నెట్టింట ఆమె కోసమే ఎక్కువగా మాట్లాడుకున్నారట. అది నిజమనే చెప్పాలి. ఎందుకంటే ఆమె పిక్స్ ఎప్పుడూ వైరల్ అవుతూనే ఉంటాయి.నిజానికి సినిమాలతో బిజీగా ఉన్నా.. నెట్టింట ఎప్పటికప్పుడు కొత్త పిక్స్ ను షేర్ చేస్తుంటుంది మృణాల్. హీట్ పుట్టించే ఫొటోలతో పాటు స్పైసీ క్లిక్స్ ను పోస్ట్ చేస్తుంటుంది. ఆమె క్యాప్షన్లు కూడా క్రేజీ ఉన్నాయి. దీంతో అమ్మడు పోస్టులు ఎప్పుడూ ట్రెండింగ్ లోనే ఉంటాయి. మొత్తానికి ఆమె ఇప్పుడు నెట్టింట మోస్ట్ పాపులర్ నటి అన్నమాట!

## 'ఖైదీ 2' లో స్వీటీ అనుష్క లేడీ డాన్!

ఎల్ సీయూలో భాగంగా లోకేష్ కనగరాజ్ ఖైదీ 2కి సన్నాహాలు చేస్తోన్న సంగతి తెలిసిందే.కూలీ రిలీజ్ అనంతరం పూర్తి స్థాయిలో ఖైదీ 2 పనుల్లోనే నిమగ్నమవుతాడు. అటు కార్తీ కూడా రెడీ అవుతున్నాడు. చేతిలో ఉన్న ప్రాజెక్ట్ లన్ని పూర్తి చేసుకుని రెడీగా ఉండమని సూచించాడు లోకేష్. ఖైదీ 2 పట్టాలెక్క డానికి ఇంకొన్ని నెలలు సమయం పడుతుంది. ఈసినిమాపై అంచనాలు ఏ రేంజ్ లో ఉన్నాయో చెప్పాల్సిన పనిలేదు.ఖైదీ, విక్రమ్, లియో చిత్రాలకు ముడి పెడుతూ ఖైదీ 2 ఉంటుంది. దీనిలో భాగంగా సినిమాలో చాలా పాత్రలు అదనంగా యాడ్ అవుతాయి. అందులో ఎక్కువగా మేల్ రోల్స్ హైలైట్ అవుతుంటాయి. గత చిత్రాల్లో ఆ పాత్రలను మాత్రమే హైలైట్ చేసాడు. అయితే ఖైదీ 2 లో అందమైన లేడీ భామల్ని కూడా రంగంలోకి దించుతున్నట్లు సమాచారం. దీనిలో భాగంగా స్వీటీ అనుష్క ఈ చిత్రంలో లేడీ డాన్ పాత్రలో కనిపించబోతుందని కోలీవుడ్ మీడియాలో ప్రచారం జరుగుతుంది.అదే నిజమైతే ఖైదీ 2పై అంచనాలు ఇంకా పెరిగిపోతాయి. డాన్ గాళ్ ఫ్రెండ్ గా నటించిన అనుభవం అనుష్కకు ఉంది. బిల్లా చిత్రంలో నటించిన సంగతి తెలిసిందే. కోలీవుడ్ వెర్షన్ లో కూడా అనుష్క యధావిధిగా ఆ పాత్ర పోషించింది. కెరీర్ ఆరంభంలో నటించిన సూపర్ చిత్రంలోనూ సూపర్ లేడీగా కనిపించింది. కాబట్టి ఇలాంటి పాత్రలు స్వీటికి కొత్తేం కాదు. అయితే లోకేష్ సినిమాలో డోస్ పరిమితిని మించి ఉంటుంది.పాత్ర రగ్గడ్ గా..రఫ్ గా ఉంటుంది. ఆ విషయంలో లోకేష్ ఎక్కడా రాజీ పడడు. మేల్ అయినా..ఫీమేల్ అయినా వాళ్ల నుంచి తనకు కావాల్సిన ఔట్ పుట్ పర్ఫెక్ట్ గా తీసుకుంటాడు. అందుకోసం అనుష్క అద నంగా కష్టపడాల్సి ఉంటుంది. లోకేష్ డెన్ లోకి ఎంటర్ అయితే అనుష్క కెరీర్ కూడా కొత్త టర్నింగ్ తీసు కుంటుంది. ఇది పాన్ ఇండియా చిత్రం కాబట్టి మిగతా భాషల్లోనూ అవకాశాలొస్తాయి.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM